# మనం

## కృష్ణా / గుంటూరు

ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు

శనివారం | 25| ఏప్రిల్ | 2026 | పేజీలు: 14






## భద్రతా ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు

జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎం. నవీన్



2 లో



12 లో

# మంచి మనసుతో స్పందించి.. గొప్ప మనసుతో చేయందించి

పి.మీరాహుస్సేన్ ఖాన్

-విజయవాడ, మనంబ్యూరో

పీ4కు స్ఫూర్తిగా నిల్చిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎమ్మెల్యే సుజనా చౌదరి చేతుల మీదుగా పేద బీటెక్ విద్యార్థికి ల్యాప్ టాప్ బహూకరించిన కలెక్టర్ లక్ష్మీశ

## పక్కా ప్రణాళికలతో జి.ఎస్.టి లక్ష్యాలు సాధించాలి




3 లో

## 29న ఐవోసీఎల్ టెర్మినల్‌లో మాక్‌డ్రిల్

రసాయన విపత్తులకు అడ్డుకట్ట లక్ష్యంగా కార్యాచరణ

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ




3 లో

## న్యాయసేవలో ఆదర్శం జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

11 లో

హైకోర్టు చీఫ్ జస్టిస్ లిసా గిల్ ప్రశంస



## పామర్రులో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



పామర్రు, ఏప్రిల్ 24(మనం న్యూస్): గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఒకటో గ్రామ సచివాలయ ప్రాంగణం లో పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ, పంచాయతీరాజ్ దినోత్సవం ఆవశ్యకతను వివరించారు. మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాతతొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ రాజ్ దినోత్సవం పురస్కరించని కేక్ కట్ చేశారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా నూతనంగా ప్రారంభించబడుచున్న ఏడు మాడ్యూల్స్ కు సంబంధించిన ప్రత్యేక పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.కార్యక్రమంలోఎంపీడీఓ జ్యోతి, పామర్రు గ్రామ ప్రత్యేక అధికారి బి. రామారావు, ఈవో సలీం సచివాలయ ఉద్యోగులు టీడీపీ నాయకులు,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి



- కొనుగోలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- స్థానిక సంస్థలు ఎన్నికలు పెట్టే దైర్యం కూటమి ప్రభుత్వానికి లేదు
- వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

పామర్రు, ఏప్రిల్ 24( మనం న్యూస్ ):జిల్లాలో మొక్క జొన్న పంటకు చేతికి వచ్చి గిట్టుబాటు ధర లేక రైతులు అల్లలాడుతున్నారని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,గిట్టుబాటు ధర కల్పించాలని మొక్కజొన్న రైతన్నలను కుటమి ప్రభుత్వం ఆదుకోవాలని వైసిపిరాష్ట్ర అధికార ప్రతినిధి పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానికొ్గా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో రైతులను ఆదుకోవాలని ఆలోచన లేని పాలన సాగుతుందన్నారు. ఎన్నికల్లో అన్నదాత సుఖీభవ పేరుతో 20 వేలు కేంద్రం సహకారంతో లేకుండా ఇస్తామని చెప్పి నేడు 14 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం లో రైతులు అనొ దంగా లేరన్నారు. వరి,మొక్కజొన్న పంటలు దిగుబడి అందించింది,అయిన ఇంత వరకు ప్రభుత్వం నుంచి గిట్టుబాటు ధర గురించి,కొనుగోలు చేస్తామని ప్రకటన కూడా లేదన్నారు. దళారులు ప్రవేశించి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. వేల హెక్టార్ల పంట ఉమ్మడి జిల్లాలో వేయడం జరిగిందన్నారు. పంటను కొనుగోలు చేసే పరిస్తితి కనిపించడం లేదన్నారు. అన్నదాతలుకు నేడు యూరియా లారీ దెబ్బలు తింటే తప్ప దొరికే పరిస్తితి లేదన్నారు. మరో వైపు గ్యాస్ రాష్ట్రంలో దొరికే పరిస్తితి లేక అన్ని హోటల్స్ మూసేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రక ట నలకే పరిమితమవుతుందన్నారు. తక్షణమే మొక్కజొన్నకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, క్వింటాకు రూ. 2400 గిట్టుబాటు ధర ఇచ్చే విధంగా చూడాలని కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు, మంత్రులను కోరారు. జిల్లాలో వరి పంట తర్వాత లక్ష ఎకరాలు పైన అతిపెద్ద పంట మొక్కజొన్న పంట ఉందన్నారు. గిట్టుబాటు ధర ఇచ్చి ఆ రైతులు ను ఆదుకోవాలని కోరారు. రైతులు కు పెట్టుబడి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. బ్యాంక్ లు కౌలు రైతులకు రుణాలు ఇచ్చే పరిస్తితి లేదన్నారు. కనీసం బ్యాంకర్లతో సమావేశం పెట్టీ రుణాలు ఇవ్వాలని చెప్పే ఆలోచన సైతం ఎమ్మెల్యేలకు కనిపించడం లేదన్నారు . రైతు భరోసా పూర్తి స్థాయిలో ఇవ్వడం లేదు,కౌలు రైతులకు పూర్తిగా ఇచ్చిన పరిస్తితి లేదన్నారు. మంత్రులు,ఎమ్మెల్యేలు రైతులు గురించి పట్టించుకోరు,కనీసం మాట్లాడటం లేదన్నారు. మీరు రండి గ్రామాలకు వెళదాం రైతులు వద్దకు వెళ్లి అడుగుదాం గిట్టుబాటు ధర ఇస్తున్నారో లేదో తెలుసుకుందామని సవాల్ చేశారు.జిల్లాలో సామాన్యులకు గ్యాస్ అందే పరిస్తితి లేదన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ స్టవ్ లు కొనుగోలు చేయాలని ప్రభుత్వం చెబుతుంది,మరో వైపు కావలసిన గ్యాస్ నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రకటించడం హాస్యాస్పదం గా ఉందన్నారు.స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళ్ళే దైర్యం లేక ప్రత్యేకాధికారులు పాలన పెట్టారని ఎద్దేవ చేశారు. రైతులకు అందుకునే పరిస్తితి ఎక్కడా కనుచూపుమేరా కనిపించడం లేదని, రైతులు పక్షాన వైసిపి పోరాడుతుందని రైతాంగానికి హామీ ఇచ్చారు.సమావేశం లో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు



- గుడివాడలో బాణసంచా విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎం. నవీన్

గుడివాడ(కృష్ణా): ఏప్రిల్ 24, (మనం న్యూస్): ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి బాణసంచా విక్రయ కేంద్రంలో తప్పనిసరిగా అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కృష్ణా జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ విక్రయదారులను హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఉదయం గుడివాడ పట్టణంలోని పలు బాణసంచా విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మల్లాయిపాలెంలో గుడివాడ-బంటుమిల్లి రహదారిలో ఉన్న వినాయక క్రాకర్స్ మార్ట్, లక్ష్మి శ్రీనివాస ఫైర్ వరక్స్ షాపులను రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని బాణసంచా నిల్వలు, విక్రయాల సరళి, భద్రతా ఏర్పాట్లను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా ప్రమాణాలపై యజమానులతో మాట్లాడి, అగ్నిమాపక భద్రతా పరికరాల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, ఫైర్ ఎక్స్టింగ్విషర్ వినియోగ విధానాన్ని ప్రదర్శించాలని సూచించగా, దుకాణ యజమానులు ఆచరణాత్మకంగా చూపించారు. అదేవిధంగా ఆటోమేటిక్ వాటర్ స్ప్రింక్లర్ సిస్టమ్ పనితీరును కూడా పరిశీలించారు. హీట్ డిటెక్టర్ బల్బుకు నిప్పు అంటించగా, వెంటనే స్పందించి బల్బు పగిలి పైపుల ద్వారా నీరు చిమ్మడంతో వ్యవస్థ సక్రమంగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ఎల్లప్పుడూ భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో తరచూ తనిఖీలు నిర్వహించాలని గుడివాడ ఆర్డీఓ, తహసీల్దార్లను ఆదేశించారు. అగ్నిమాపక భద్రతా సదుపాయాలు లేని గదుల్లో టపాసులను ఎట్టి పరిస్థితుల్లో నిల్వ చేయవద్దని, అన్ని విక్రయ కేంద్రాల్లో తప్పనిసరిగా అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అందుబాటులో సమృద్ధిగా నీరు, జనరేటర్ ఉండాలని చెప్పారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ప్రతి విక్రయదారుడి బాధ్యత అని ఇంచార్జ్ కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెంట గుడివాడ డి ఎస్ పి పాల శ్రీనివాస్, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి డి ఏసురత్నం, తహసిల్దార్ టిఎస్ఎస్ కిరణ్ కుమార్, సీఐ సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పశు వైద్య సేవలకు అదనంగా బడ్జెట్‌లో కేటాయింపులు ఉండాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్



తాడేపల్లి, ఏప్రిల్ 24, మనం న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశు వైద్య సేవలకు అదనంగా బడ్జెట్లో కేటాయింపులు ఉండాలిని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ అన్నారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎంటిఎంసిపరిధిలోని చిర్రావూరు పశువుల హాస్పిటల్ వద్ద ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా పశు వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, మంగళగిరి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.రాధాకృష్ణ మూర్తి, టిడిపి రామారావు గ్రామ పార్టీ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసరావు, ప్రారంభించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ముసునూరు సుహాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోకె.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ పశు వైద్యులు జంతువుల ఆరోగ్యం, సంక్షేమం,ఆహార భద్రత కోసం చేస్తున్న సేవలను వివరించారు. పశువైద్యులు పశువులకి విస్తృత సేవలు అందించడంతోపాటు ఈ రంగంలో ఉన్న వారిని గుర్తించి వారికి అభినందన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా పశు వైద్యాన్ని గుర్తించి పశు వైద్యాన్ని సేవలను రైతాంగానికి ప్రజలకు అందించాలనే లక్ష్యంతో 2000 సంవత్సరంలో పశు వైద్య దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం రైతులు పశు వైద్యాధికారుల సహకారంతో పశు వైద్య దినోత్సవం వేడుకగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రపంచ పశు వైద్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో చివరి శనివారంలో జరుపుతారని అన్నారు.పశు వైద్యుల సేవలను గుర్తించడానికి, పశువుల ఆరోగ్యం, మానవ ఆరోగ్యం, పర్యావరణం - మూడింటి మధ్య సంబంధం గురించి అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవాన్ని 2000 సంవత్సరంలో ప్రారంభించిందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పశు సేవలకు అదనంగా బడ్జెట్లో కేటాయింపులు చేయాలని అన్నారు. ప్రతి మూడు నెలల ఒకసారి ఈ బడ్జెట్ ప్రకారం రైతులకి అందుతున్నాయా లేవా అనే పర్యవేక్షణ కూడా ఉండాలని అన్నారు.ఆ రకంగా విస్తృతపరచడం ద్వారా మాత్రమే గ్రామీణ ప్రాంతాల్లో యువకులను వ్యవసాయ రంగంలోకి తీసుకొస్తే గ్రామీణ నిరుద్యోగం పూర్తిగా మటుమాయమవుతుందని అన్నారు.ఈ చిర్రావూరు గ్రామంలో ఈ పశు వైద్యశాలకి పూర్తిస్థాయి పశు వైద్య నియామకం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య మాట్లాడుతూ పశు సంపద పెరగాలంటే పశు సంరక్షణ ఉండాలని పశువులకు అవసరమైన మందులు ఇంజక్షన్లు ప్రభుత్వం సరఫరా చేయాలని అన్నారు.వెటర్నరీ మంగళగిరి ఏరియా వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ రైతులకు అన్ని సలహాలు సూచనలు ఇచ్చేందుకు ముందుంటామని అన్నారు. పశువులకు వ్యాధులకు మందులు టీకాలు సప్లై చేయడం జరుగుతుందని మందులు కొరత ఉన్న మాట వాస్తవమే అని అన్నారు. వ్యాధి వచ్చిన తరువాత కాకుండా పశువులకు పరీక్షలు నిర్వహిస్తే వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షులు ముసునూరు సుహాసు, లక్ష్మీ ప్రియాంక,కూరపాటి సింగయ్య, ముసునూరు శివ శంకర్,టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులుకాసారాగడ్డశ్రీనివాసరావు,మక్కపాటి నాని,జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు అంకం కాళీ కృష్ణ,లాల్ చంద్, తాడేపల్లి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కెవిఎస్ సురేష్,నూతక్కి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కె.చాయ్ వినయ్ దేవి, మంగళగిరి ఎంవీఈసి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కె.పవన్ కుమార్, ఏహెచ్ఎ,ఆర్ ఎస్కె చిర్రావూరు శృతి,ఎల్ ఎస్ ఎ సిహెచ్ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతులు రైతు సంఘం నాయకులను డాక్టర్లను శాలువాతో సత్కరించారు.

# బాణసంచా విక్రయ కేంద్రంలో భద్రతా ప్రమాణాలు పాటించాలి



**▸▸ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**▸▸ కృష్ణాజిల్లా ఇంచార్జి కలెక్టర్ నవీన్**


**బాపులపాడు, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్నం జిల్లా ఇంచార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ బాపులపాడు మండలంలోని కానుమోలు గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ కృష్ణ బాణసంచా విక్రయ కేంద్రంలో భద్రతా ప్రమాణాలపై అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విక్రయ కేంద్రంలో అమ్మకాలు, నిల్వ ప్రాంతాల్లో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలను ఆయన పరిశీలించారు. దుకాణ యజమానితో మాట్లాడి, అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. విక్రయ కేంద్రంలో నీటి సరఫరా వ్యవస్థ, నీటి నిల్వ కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు, జనరేటర్, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫైర్ అలారం వంటి అగ్నిమాపక భద్రతా పరికరాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. నీటి నిల్వ కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గుంటను పరిశీలించిన ఆయన, దాని స్థానంలో తప్పనిసరిగా



కాంక్రీట్ ట్యాంక్ నిర్మాణం తక్షణం చేపట్టాలని ఆదేశించారు. లేదంటే నీరు భూమిలోకి ఇంకిపోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. అగ్నిమాపక భద్రతా సదుపాయాలు లేని గదుల్లో టపాసులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ చేయవద్దని స్పష్టం చేసిన ఇంచార్జి కలెక్టర్, ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని విక్రయదారులకు సూచించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి డి ఏసురత్నం, ఇంచార్జ్ తహసిల్దార్ బి మల్లిక, సీఐ సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు.


# 29న ఐవోసీఎల్ టెర్మినల్లో మాక్‌డ్రిల్

**▸▸ రసాయన విపత్తులకు అడ్డుకట్ట లక్ష్యంగా కార్యాచరణ**



**విజయవాడ,ఏప్రిల్ 24,(మనం న్యూస్):** జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థల మార్గదర్శకాల ప్రకారం రసాయన విపత్తులకు అడ్డుకట్ట వేయడం లక్ష్యంగా ఈ నెల 29న జి.కొండూరు మండలం, కట్టుబడిపాలెం ఐవోసీఎల్ టెర్నినల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. జేసీ ఎస్.ఇలక్కియ శుక్రవారం రెవెన్యూ, అగ్నిమాపక, కర్మాగారాలు, పరిశ్రమలు, విద్యుత్, కాలుష్య నియంత్రణ, ఆర్ అండ్బీ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యం తదితర సమన్వయ శాఖల అధికారులతో మాక్డ్రిల్ సన్నద్ధతా సమావేశాన్ని వర్చువల్గా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రసాయన ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణ స్పందన, సమన్వయం, ప్రజల రక్షణ చర్యలు అత్యంత కీలకమని తెలిపారు. మాక్ డ్రిల్ ద్వారా విపత్తు సమయంలో చేపట్టాల్సిన చర్యలను ప్రాక్టికల్గా అమలు చేసి, లోపాలను గుర్తించి సరిదిద్దుకోవడం సాధ్యమవుతుందన్నారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో తమ తమ బాధ్యతలను స్పష్టంగా తెలుసుకుని సిద్ధంగా ఉండాలని సూచించారు. సంఘటన స్థలంలో రక్షణ చర్యలు, బాధితుల తరలింపు, వైద్య సేవలు, అగ్నిమాపక చర్యలు, విద్యుత్ సరఫరా నియంత్రణ వంటి అంశాలను సమగ్రంగా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, విపత్తు నిర్వహణలో సిబ్బంది సామర్థ్యాన్ని మెరుగుపర్చడం ఈ మాక్ డ్రిల్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు పూర్తిస్థాయి సన్నద్ధతతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, పీసీబీ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎంవీ శివకుమార్, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికలతో జి.ఎస్.టి లక్ష్యాలుసాధించాలి



**▸▸ జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ**

**గుంటూరు, ఏప్రిల్ 24 (మనంప్రతినిధి):** రాష్ట్ర జి.ఎస్.టి లక్ష్యాలను సాధించుటకు పక్కా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. రాష్ట్ర జి.ఎస్.టి వసూళ్ల పెంపుపై వివిధ శాఖలతో సమన్వయ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. ప్రభుత్వ పనులు పూర్తి చేసిన అనంతరం బిల్లులు అప్ లోడ్ చేసే సమయంలో జి.ఎస్.టి వివరాలపై సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రాష్ట్ర జి.ఎస్.టి జాయింట్ కమిషనర్ గీతా మాధురి మాట్లాడుతూ గుంటూరు ఒకటవ డివిజన్ పరిధిలో ఆరు సర్కిల్ లు ఉన్నాయన్నారు. ఎస్.జి.ఎస్.టి లక్ష్యం రూ.134.33 కోట్లు కాగా,ఇప్పటి వరకు రూ.109.43 కోట్లను సాధించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పనులు చేస్తున్న గుత్తేదారుల నుండి చెల్లింపులు సక్రమంగా జరగడం లేదని, ప్రభుత్వ పనులు జరుగుతున్న వివరాలు అందించాలని కోరారు. విద్యా శాఖ అధికారులు వివిధ ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు సమర్పించడం వలన పన్నుల వసూళ్లకు అవకాశం ఉంటుందన్నారు. రూ.15 వేలు కంటే ఎక్కువ వేతనం పొందుతున్న వారి నుండి వృత్తి పన్ను వసూలు చేయుటకు అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణ, ప్రజా ఆరోగ్య శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస్, ఎం.టి.ఎం.సి అదనపు కమిషనర్ శకుంతల,తెనాలి మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పల నాయుడు, పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి,జిల్లా రిజిస్ట్రార్ డి.శైలజ, జి.ఎస్.టి అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ సమైక్య సంఘాలు బలోపేతానికి వి ఏఏలు కృషి చేయాలి



**▸▸ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా**

**పామర్రు ఏప్రిల్ 24(మనం న్యూస్ ):** గ్రామ స్థాయిలో ప్రభుత్వానికి, ప్రజలకు విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వీఓఏ) వారధిలా పనిచేయాలని ఎమ్మెల్యేవర్ల కుమార్ రాజా కోరారు. శుక్రవారం పామర్రు పి --4 కార్యాలయంలో బుక్ కీపర్లకు ప్రభుత్వం సమకూర్చిన స్మార్ట్ ఫోన్లను ఆయన పంపిణీ చేశారు. డిజిటల్ పాలనలో భాగంగా పనిని మరింత సులభతరం చేసేందుకు ఈ ఫోన్లు ఎంతగానో దోహదపడతాయని, వీటిని సద్వినియోగం చేసుకుని మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం తిరుపతయ్య పాల్గొన్నారు.

# గుంటూరు నుంచి జీపు జాత ప్రారంభం




**గుంటూరు ఏప్రిల్ 24 (మనం న్యూస్ ప్రతినిధి):** తిరుపతి మహానగరంలో ఈనెల 26 నుండి 28 వరకు నిర్వహించనున్న ఏఐటీయూసీ 18వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరాల క్రితం గుంటూరు నగరంలో జరిగిన ఏఐటీయూసీ 17వ మహాసభ జెండాను ప్రత్యేకంగా జీపు జాతగా తీసుకెళ్లి తిరుపతిలో జరిగే మహాసభ వేదికపై జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ జిత్ కౌర్ గారికి అందజేయనున్నట్లు తెలిపారు.ఈ జీపు జాత కార్యక్రమాన్ని గుంటూరు మల్లయ్య లింగం భవన్ నుండి ఈ కార్యక్రమాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య ఏఐటీయూసీ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఏఐటీయూసీ ఎల్లప్పుడూ పోరాడుతుందని,తిరుపతి మహాసభలు కార్మిక ఉద్యమానికి కొత్త దిశానిర్దేశం చేయనున్నాయని అన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ,ఏప్రిల్ 26వ తేదీన జరుగు కార్మిక మహా ప్రదర్శన బహిరంగ సభ లో కార్మికులు పెద్ద సంఖ్యలో మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ జీపు జాత మార్గమధ్యంలో పలు ప్రాంతాల్లో ఆగుతూ కార్మికులను మహాసభలకు ఆహ్వానించనుంది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ



**మైలవరం ఏప్రిల్ 24 మనం న్యూస్:** స్థానిక మండలం వెల్వడం గ్రామంలో లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987-1992 సంవత్సరాలలో 6 నుండి 10 వతరగతివరకు చదువుకొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్ నందు నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్ద సుమారు 500 మంది కి పైగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు. స్వర్గీయ గూడపురెడ్డి లక్ష్మీ దేవి జ్ఞాపకార్థం వారి కుమార్తెలు గౌరవరపు కనకదుర్గ గూడూరు కళ్యాణి లు సహకారం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము. ఈ కార్యక్రమంలో గూడూరు నాగి రెడ్డి, వేణు మాధవ రెడ్డి, దావులూరి గణేష్ లు పాల్గొని మజ్జిగ పంపిణీ ని గావించారు. దాతలు ముందుకు వస్తే వారి శుభకార్యం రోజుల ను చలివేంద్రం నందు మజ్జిగ పంపిణీ చేస్తామని పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్థానిక సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. మజ్జిగ పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన దాతలను గూడూరు నాగి రెడ్డి అభినందించారు. గ్రామస్తులు, టిప్పర్ లారీల వారు, ఆర్ టి సి బస్సు, ఆటోలలో ప్రయాణించే వారు మజ్జిగ తాగి దప్పిక తీర్చుకొన్నారు.

# పేటెంట్ డ్రాఫ్టింగ్ అండ్ ఫైలింగ్



**ఫ్రం ఐడియా టు ప్రొటెక్షన్ అనే అంశంపై ఒక రోజు ఘనంగా వర్క్‌షాప్**

మైలవరం ఏప్రిల్ 24 మనం న్యూస్: స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్, ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐ ఐ సి) మరియు ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ (ఐ క్యూ ఏ సి) సంయుక్త ఆధ్వర్యంలో పేటెంట్ డ్రాఫ్టింగ్ అండ్ ఫైలింగ్: ఫ్రం ఐడియా టు ప్రొటెక్షన్ అనే అంశంపై ఒక రోజు వర్క్షాప్ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐపీఆర్ అటార్నీ ఎం. సుధీర్ (వోల్క్నొంటమ్ ఐపీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్) హాజరై అధ్యాపకులకు విలువైన సూచనలు అందించారు. లక్కిరెడ్డి బాలి రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీకి రిసోర్స్ పర్సన్ చెందిన సంస్థతో పరస్పర అవగాహన ఒప్పందం (ఏం ఓ యు) ఉన్నదని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈ వర్క్షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి. రమేష్ రెడ్డి మరియు డీన్ (రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్) యస్ .పిచ్చి రెడ్డి వేదికపై పాల్గొన్నారు. ప్రారంభం అనంతరం రిసోర్స్ పర్సన్ పేటెంట్ డ్రాఫ్టింగ్ పై వివరణాత్మకంగా మాట్లాడారు. పేటెంట్ తయారీకి అవసరమైన ముఖ్య అంశాలను వివరించారు. తదుపరి, ఒక కొత్త ఆవిష్కరణ చేసినప్పుడు పేటెంట్ దాఖలు చేయడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. పరిశోధనను పేటెంట్గా ఎలా మారుస్తామన్న దానిపై కూడా స్పష్టమైన మార్గదర్శకత్వాన్ని అందించారు. అలాగే, పేటెంట్ ఫైలింగ్ ప్రక్రియలో ఉండే వివిధ దశలను వివరించి, పేటెంట్ గ్రాంట్ పొందడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత కాలంలో స్టార్టప్లు ప్రారంభించడం, ఆవిష్కరణలను వాణిజ్యపరంగా ఎలా ఉపయోగించుకోవాలి, కమర్షలైజేషన్ అవసరం వంటి అంశాలపై కూడా ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొని, తమ పరిశోధనలకు మరియు ఆవిష్కరణలకు ఇది ఉపయోగకరంగా నిలిచిందని తెలిపారు.

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు



**నగర కమిషనర్**

గుంటూరు నగర పాలక సంస్థ ఏప్రిల్ 24 (మనం న్యూస్ ప్రతినిధిః నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులే లక్ష్యం - కమిషనర్ మయూర్ అశోక్ గుంటూరు నగరంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిలోనూ నాణ్యత అత్యంత ప్రధానమని,నాణ్యత ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ రోడ్,చుట్టగుంట సెంటర్, కోదండరామయ్య నగర్, జిటి రోడ్,శాంతి నగర్, శ్రీనివాసరావుతోట, నల్లచెరువుల్లోని పలు ప్రాంతాల్లో పర్యటించి,క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను,పెండింగ్ సమస్యలను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,అభివృద్ధి పనుల వల్ల సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,ముఖ్యంగా వివిధ విభాగాల మధ్య సరైన సమన్వయం ఉంటేనే పనులు వేగంగా మరియు సమర్థవంతంగా పూర్తి అవుతాయని స్పష్టం చేశారు. నిర్మాణ సామాగ్రి రోడ్ల పై రాకపోకలకు అడ్డుగా ఉంచవద్దన్నారు. విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ,స్తంభాలు షిఫ్ట్ చేయాల్సిన ప్రాంతాల్లో షిఫ్టింగ్ కు అంచనాలు సిద్ధం చేయాలన్నారు.ప్రారంభించిన పనులు పెండింగ్ ఉండడానికి వీలు లేదని,ఈఈలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రధానంగా వర్షాకాలం సమస్య తలెత్తకుండా కల్వర్ట్ లు, డ్రైన్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తీ చేయాలన్నారు. పారిశుధ్య పనుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని, అపరిశుభ్రంగా ఉండి, వ్యర్థాలతో నిండిన ఖాళీ స్థలాల పట్ల కఠినంగా ఉండాలని, అటువంటి ప్రాంతాల్లో తక్షణమే జిఎంసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి యజమానులను జవాబుదారీ చేయాలని సూచించారు.

వీటితో పాటు, నగరంలో మౌలిక సదుపాయాల కల్పన చేయాల్సిన ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ వెంకటేశ్వరరావు,ఈఈ కళ్యాణరావు,డిఈఈలు వెంకటరమణ,శ్రీనివాస్,ఎస్ఎస్ సాంబయ్య, ప్రజారోగ్య,పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ శాఖల అధికారులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్స్, పోస్టర్లు ,ఫ్లెక్సీలు, వెంటనే తొలగించాలి

**గుంటూరు నగరపాలక సంస్థ ఏప్రిల్ 24 (మనం న్యూస్ ప్రతినిధి)ః** గుంటూరు నగరాన్ని సుందరంగా మరియు 'పోస్టర్ ఫ్రీ సిటీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ కఠిన చర్యలకు శ్రీకారం చుట్టిందని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలో అనుమతి లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ మరియు గోడలపై అంటించిన పోస్టర్లను తక్షణమే తొలగించాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్లు,విద్యుత్ స్తంభాలు, డివైడర్లు, కార్యాలయాల గోడలు,బ్రిడ్జిల గోడలు మరియు బహిరంగ ప్రదేశాలలో నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు కట్టే వారు, పోస్టర్లు అంటించే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని, అటువంటి వారిపై భారీ జరిమానాలతో పాటు చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.పోస్టర్ ఫ్రీ సిటి కోసం జిఎంసి తీసుకుంటున్న చర్యలు,వివిధ వర్గాలు,సంస్థల సహకారం, నిబందనలు, చర్యలపై వివరించడానికి ఈ నెల 25 (శనివారం) ఉదయం 11 గంటలకు గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు మరియు ప్రింటింగ్ ప్రెస్ సంఘాల ప్రతినిధులు, సినిమా హాల్స్ ప్రతినిధులు,ఫ్లెక్సీ ప్రింటర్స్ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. గుంటూరు నగరాన్ని పోస్టర్ ఫ్రీ సిటీగా మార్చడంలో ప్రజలు,వ్యాపార సంస్థలు మరియు ప్రతి ఒక్కరూ భాగస్వాములు



కావాలని,ఈ సమావేశంలో తమ అమూల్యమైన సూచనలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు. నగర సౌందర్యానికి విఘాతం కలిగిస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారి పట్ల అధికారులు కఠినంగా వ్యవహరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ 'ప్రజా వేదిక' కు విశేష స్పందన

- **32 ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే**
- **సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ**

నరసరావుపేట, ఏప్రిల్ 24,మనం న్యూస్ః నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం స్థానిక గుంటూరు రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో 'ప్రజా వేదిక' కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాగునీటి సమస్య, డ్రైనేజీ, పెన్షన్లు, రోడ్లు, విద్యుత్, ఆర్థిక మోసాలకు సంబంధించిన మొత్తం 32 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే అరవింద బాబు సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

### .ప్రధాన ఫిర్యాదుల వివరాలు.

1. టిటిడి నిధులతో ఆలయ;2 నిర్మాణానికి వినతి రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామం ఎస్టీ కాలనీలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్మాణానికి టిటిడి నిధులు మంజూరు చేయాలని స్థానికులు వినతి పత్రం అందజేశారు. ఆ ప్రాంతంలో భక్తులకు ప్రార్థనలు చేసుకునేందుకు సరైన దేవాలయ సదుపాయం లేదని, ఇప్పటికే టిటిడికి దరఖాస్తు చేస్తున్నామని చెప్పారు.



# నరసరావుపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో శ్రీ షిరిడి సత్యసాయి బాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం



**అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

నరసరావుపేట, ఏప్రిల్ 24 : (మనం న్యూస్ ప్రతినిధి)ః నరసరావుపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు శుక్రవారం శ్రీ షిరిడి సత్యసాయి బాబా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అదే రోజు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఏరియా ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని సందర్శించి ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు ప్రభుత్వం ఉచితంగా ఆహారం పంపిణీ చేస్తోందని తెలిపారు. అయితే రోగుల సహాయకులుగా అనేక మంది బంధువులు ఆసుపత్రికి వస్తుంటారని, అటువంటి వారికి శ్రీ షిరిడి సాయిబాబా ట్రస్ట్ వారు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలకు తోడుగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సమాజానికి ఆదర్శమని ఎమ్మెల్యే అన్నారు. ట్రస్ట్ సభ్యులు ఈ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

# సి.ఆర్.డి.ఏ, రెవెన్యూ శాఖలు అత్యంత సమన్వయంతో పనిచేయాలి



**జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ**

గుంటూరు, ఏప్రిల్ 24 :( మనం న్యూస్ ప్రతినిధి)ః సి.ఆర్.డి.ఏ, రెవెన్యూ శాఖలు అత్యంత సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. సి.ఆర్.డి.ఏ, రెవెన్యూ శాఖల సమన్వయ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నగరాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మాణానికి చర్యలు చేపట్టిందని అన్నారు. ఈ నేపథ్యంలో సి.ఆర్.డి.ఏ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం అవసరమని స్పష్టం చేశారు.భూ సంబంధిత అంశాలకు చెందిన దస్త్రాలు సంబంధిత ప్రతిపాదనలు తహసిల్దార్,రెవెన్యూ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో జరగాలని అన్నారు. భూ సేకరణ అధికారులు భూ సేకరణకు అవసరమగు నోటిఫికేషన్లు, నోటీసులు జారీ చేయడంలో నిర్దిష్టమైన నిబంధనలు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ప్రజల నుండి వచ్చే అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని సూచించారు.భూ సేకరణ ప్రక్రియలో నిబంధనలను పక్కాగా పాటించాలని అన్నారు. జిల్లా నుండి పరిష్కరించవలసిన అంశాలపై స్పష్టమైన వివరాలు అందించాలని ఆయన పేర్కొన్నారు.ప్రతి రికార్డును డిజిటలైజేషన్ చేయాలని, ఈ ప్రక్రియలో భాగంగా శాటిలైట్ ఛాయాచిత్రాలను పొందుపరచాలని అన్నారు. డాక్యుమెంటరీ సపోర్టుగా ప్రతి అంశాన్ని విధిగా జత చేయాలని స్పష్టం చేశారు.గ్రామాల వారీగా భూ పరిశీలనకు జాయింట్ టీంలను ఏర్పాటు చేయాలని చెప్పారు.సి.ఆర్.డి.ఏ అదనపు కమిషనర్ భార్గవ తేజ మాట్లాడుతూ 8,352.69 చదరపు కిలో మీటర్ల పరిధిలో సి.ఆర్.డి.ఏ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ ప్రాంతంలో సి.ఆర్.డి.ఏ చట్టం ప్రకారం భూ సేకరణ ప్రక్రియ ఇతర అంశాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ భూమి, బంజరు, ఇనాం, దేవాదాయ, నీటిపారుదల తదితర భూముల కేటగిరీ వారీగా కార్యాచరణ ప్రణాళికలు అవసరం అని వివరించారు.ఈ సమన్వయ సమావేశంలో గుంటూరు,పల్నాడు జాయింట్ కలెక్టర్ లు అశుతోష్ శ్రీవాస్తవ, సంజనా సింహా,జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, సి.ఆర్.డి.ఏ భూ సేకరణ అధికారులు, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కమిషనర్



నరసరావుపేట, ఏప్రిల్ 24:( మనం న్యూస్ ప్రతినిధి)ః ఇటీవల బదిలీపై నరసరావుపేట మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన రమ్య కీర్తన శుక్రవారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబును ఆయన స్వగ హంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ రమ్య కీర్తన తొలిసారిగా స్థానిక ఎమ్మెల్యేను కలిసి పట్టణ అభివద్ధి, ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ నరసరావుపేట పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించినట్లు తెలిసింది. ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ రమ్య కీర్తన ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పట్టణ అభివద్ధికి కషి చేస్తానని, పారదర్శక పాలన అందిస్తానని ఎమ్మెల్యేకు వివరించారు. నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో చేపట్టాల్సిన అభివద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులపై ఇరువురూ చర్చించినట్లు సమాచారం. ఈ భేటీ సుమారు అరగంట పాటు సాగింది.

# నిర్ణీత సమయానికి రీ సర్వే పూర్తి చేయాలి

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎం నవీన్**



గన్నవరం, ఏప్రిల్ 24,మనం న్యూస్ః మండలంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం గన్నవరం మండలంలోని గన్నవరం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను రెవెన్యూ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పొలాలు, ఇళ్ల స్థలాలకు జరుగుతున్న రీ సర్వే పురోగతిపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే ప్రక్రియలో భాగమైన గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్, వెక్టరైజేషన్ దశల ప్రగతి అదేవిధంగా, రైతుల ఈ-కేవైసీపై ఆరా తీశారు.గ్రామ పరిధిలో రైతుల నుంచి కొనుగోలు చేసిన భూముల్లో అధికారిక, అనధికారిక లేఅవుట్లు ఏర్పడిన విషయం ఆయన దృష్టికి తీసుకువచ్చిన అధికారులు, వాటికి సంబంధించిన మ్యుటేషన్ల కోసం అమ్మకందారులు, కొనుగోలుదారుల వేలిముద్రలు అవసరమవుతాయని తెలిపారు. అయితే ప్రస్తుతం కొంతమంది రైతు అందుబాటులో లేకపోవడంతో ఈ-కేవైసీ పూర్తి చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులు కోరగా, సమస్యను పరిశీలించి తగిన మార్గదర్శకాలు అందిస్తామని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ తెలిపారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, గన్నవరం తహసిల్దార్ శివయ్య, వీఆర్వో రమ్య, మండల సర్వేయర్ నందనరావు, గ్రామ సర్వేయర్లు కుమారి, భాను, ఇతర రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్య పాలనకు ప్రతిబింబంగా 'ప్రజాదర్బార్' కార్యక్రమం



**ప్రజాదర్బారులో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

జగ్గయ్యపేట, ఏప్రిల్ 24 మనం న్యూస్ః ప్రజాస్వామ్య పాలనకు ప్రతిబింబంగా ప్రజా దర్బారు కార్యక్రమం నిలుస్తుందని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు లో శుక్రవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక అయిన ప్రజాదర్బారు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధ్యక్షత వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఓపిగ్గా విని, వాటిని సంబంధిత అధికారులకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో 124 అర్జీలు రాగా వాటి పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శర్మ , జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, కృష్ణ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్ యానాల గోపీచంద్, కాచవరం కాలువ చైర్మన్ కానూరి కిషోర్, రావూరి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట మండలం సమైక్య అధ్యక్షురాలు నాయిని రజిని, మల్లెబోయిన జ్వాల, డోగుపర్తి నాగభూషణం, పసుమర్తి మహేష్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాంకో సిమెంట్స్ వ్యవస్థాపకులు రామస్వామి రాజా జయంతి వేడుకలు

**గ్రామాల మీదుగా భారీ ర్యాలీ, ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే రాజగోపాల్‌తో సహా నేతలు**



జగ్గయ్యపేట ఏప్రియ ల్ 24 మనం న్యూస్ః స్థానిక రాంకో సిమెంట్స్ జయంతిపురం నందు కంపెనీ వ్యవస్థాపకులైన పి ఏ సి రామసామి రాజా వారి 132 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా శుక్రవారం ఉదయం చిలకల్లు నందు శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలను నిర్వహించి కంపెనీ ఉద్యోగులందరూ ర్యాలీగా చిలకల్లు, ఓ వై హెచ్ కాలనీ జగ్గయ్యపేట, జయంతిపురం, ద్వారకాపురి కాలనీ మరియు ధర్మవరం తండా మీదగా ఫ్యాక్టరీ కి చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట శివానంద ట్రస్ట్ నందు పేదలకు దుప్పట్లు మరియు భోజనాలను కంపెనీ మేనేజ్మెంట్ వారు మరియు రాజకీయ ప్రముఖులు స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ , యువ నేత శ్రీరామ్ చినబాబు,వైయస్సార్ కాంగ్రెస్ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు , జనసేన యువనేత సామినేని ప్రసాద్ బాబు, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ సీనియర్ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవత్సవ , ప్రెసిడెంట్ - వరక్స్ ఎస్వీ.ఆర్కే మూర్తి రావు మరియు సీనియర్ జనరల్ మేనేజర్ అకౌంట్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఫరూక్ మహమ్మద్ . జి.ఎం -హెచ్.ఆర్ రామకృష్ణ సాయి , ఇతర హెచ్వోడీస్ యూనియన్ మెంబర్స్, కంపెనీ ఉద్యోగులు, స్కూల్ స్టాప్ పాల్గొనడం జరిగింది.

# మంత్రిని పరామర్శించిన రేషన్ డీలర్స్ నేతలు



జగ్గయ్యపేట ఏప్రిల్ 24 మనం న్యూస్ః పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ వేదిక ప్రతినిధులు కలసి పరామర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ తండ్రి మాజీ ముఖ్యమంత్రి వర్యులు నాదెండ్ల భాస్కర్ రావు ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. శుక్రవారం రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ వేదిక ప్రతినిధులు హైదరాబాదులోని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ నివాసంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నాదెండ్ల భాస్కరరావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమమే వేదిక అధ్యక్షులు ముత్యాల శేషగిరిరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి రవిచంద్ర రెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు శివప్రసాద్ పసుపులేటి రాష్ట్ర ఉపాధ్యక్షులు యు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వేదాద్రి యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి

# కళ్యాణ మహోత్సవాలపై సమీక్ష



జగ్గయ్యపేట ఏప్రియల్ 24 మనం న్యూస్ః జగ్గయ్యపేట నియోజకవర్గం లోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా నందిగామ ఆర్డీవో కే పోసిబాబు అధ్యక్షతన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.పావన కృష్ణానది తీరమున పంచనారసింహ క్షేత్రమైన ఎన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము నందు ఈనెల 26వ తేదీ నుంచి మూడవ తేదీ వరకు నిర్వహించబోవు వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా ఈనెల 30వ తేదీగురువారం జరుగు శ్రీ స్వామి వారి కళ్యాణ ఉత్సవములకు విచ్చేయు భక్తులకు కల్పించవలసిన సౌకర్యములు మరియు చేయవలసిన ఏర్పాట్ల గురించి నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె. పోసి బాబు అద్యక్షతన, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు మరియు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరా దత్తు తరుపున రామ్ ప్రసాద్ సమక్షంలో శుక్రవారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమీక్షా సమావేశానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వెంకటేశ్వర్లు , జగ్గయ్యపేట తహసిల్దార్ మనోహర్ , వైద్య ఆరోగ్య శాఖ, ఆర్.డబ్ల్యూ.యస్. అగ్నిమాపక శాఖ, వేదాద్రి గ్రామ పంచాయితీ, విద్యుత్ శాఖ, ఎపి.యస్.ఆర్.టి.సి., ఫిషరీస్ అధికారులు పాల్గొని ఆయా శాఖల నుండి తగు ఏర్పాట్లు చేయగలమని తెలియజేసారు.

### 27న కవులు భూముల వేలం

సదరు దేవస్థానముకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగినటువంటి వేదాద్రి, రావిరాల, బండిపాలెం గ్రామములోని కౌలు భూములు '28' బిట్లుకు గాను మొత్తం య.160.77 సెంట్లుకు '3' సంవత్సరముల కాలపరిమితికి అనగా 2026-27 నుండి 2028-29 వరకు ఈనెల 27వ తేదీ సోమవారం ఉదయం గం. 11.00 ల నుండి శ్రీ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందు దేవదాయ శాఖ ఉన్నాతాధికారులు సమక్షములో సీల్ టెండరు-కం-బహిరంగ వేలం పాటలు నిర్వహించబడునని, ఆసక్తి గలవారు ధరావత్తు చెల్లించి వేలము పాటలలో పాల్గొనవచ్చునని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త వెలగపూడి ఇందిరాదత్తు మరియు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేసినారు.

## గొల్లగూడెం పంచాయతీ కార్యదర్శి

# శిరీషకు ఉత్తమ ఉద్యోగి అవార్డు

కంకిపాడు ఏప్రిల్ 24(మనం న్యూస్ ): పంచాయతీ రాజ శాఖలో ఐ ఎస్ ఒ అండ్ టాక్స్ కలక్షన్ తో పాటు స్వచ్ఛ సంక్రాంతి విబాగంలో విశేషం గా కృషి చేసిన పెనమలూరు నియోజకవర్గం పరిధిలోగల కంకిపాడు మండలంలోని గొల్లగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి అవ్వారు శిరీష కి ఉత్తమ ఉద్యోగిగా రాష్ట్ర ఎక్సైజ్ అండ్ గనుల శాఖమంత్రి వర్యులు కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జాయింట్ కలక్టర్ నవీన్ చేతులమీదుగా శుక్రవారం అవార్డు అందుకున్నారు. పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారిని డాక్టర్ జె. అరుణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో శిరీష కి అవార్డు బహుకరించారు . అవార్డు రావాడానికీ సహకరించిన తోటి ఉద్యోగులకు, గొల్లగూడెం గ్రామ ప్రజలకు, నాయకులకు ధన్యవాదాలు శిరీష తెలిపారు.



# విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారమే విద్యుత్ అదాలత్ లక్ష్యం



### ▶▶ సిజి ఆర్ ఎఫ్ చైర్ పర్సన్, ఎన్.విక్టర్ ఇమ్మానుయేల్

జగ్గయ్యపేట ఏప్రియల్ 24 మనం న్యూస్ః విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ వినియోగదారుల అదాలత్ మరియు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పూర్వ జిల్లా సెషన్స్ జడ్జి, సి జి ఆర్ ఎఫ్ చైర్ పర్సన్ ఎన్ విక్టర్ ఇమ్మానుయేల్ అన్నారు. పట్టణంలోని శుభమస్తు కల్యాణ మండపంలో శుక్రవారం విద్యుత్ వినియోగ దారుల అదాలత్ మరియు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సి జి ఆర్ ఎఫ్ చైర్ పర్సన్ విక్టర్ ఇమ్మానుయేల్ మాట్లాడుతూ రూరల్ డివిజన్ పరిధిలో ఏడు సర్కిల్స్ ఉన్నాయని ప్రతి నెల ఒక్కొక్క సర్కిల్లో ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని అక్కడి కక్కడ సమస్యల పరిష్కారం కు అధికారులను ఆదేశించడం ,సమస్య పూర్తయ్యే సమయాన్ని విద్యుత్ వినియోగదారునికి తెలియజేయడం ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం అని, ఆ సమయంలో గా సమస్యను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నట్లుగా తెలిపారు. ఇప్పటివరకు 380 సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. సర్కిల్లో ఇది 15వ సమావేశం అని వివరించారు. జగ్గయ్యపేటలో జరిగిన సమావేశంలో విద్యుత్ బిల్లులు ఎక్కువ వస్తున్నాయని, సమయం చెప్పకుండా విద్యుత్ నిలుపుదల చేస్తున్నారని, తదితర సమస్యలు వచ్చాయని వాటిని పరిష్కారానికి ఆదేశాలను జారీ చేసినట్లు చైర్పర్సన్ ఇమ్మానుయేల్ తెలిపారు.

### సదస్సులో పలు సమస్యలను వివరించిన విద్యుత్ వినియోగదారులు

విద్యుత్ అదాలత్ మరియు వినియోగదారుల అవగాహన సదస్సులో పలు విద్యుత్ సమస్యలను, ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి పలువురు తీసుకొని వచ్చారు. ఆంధ్రప్రదేశ్ దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మనబోతుల శ్రీరామ సదస్సులో పాల్గొని 2016 లో ప్రభుత్వం ఎం బీ సీ వారికి 100 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించేందుకు జీవో జారీ చేశారని ఆ జీవో అమలు కావటం లేదని చైర్పర్సన్ దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై చైర్ పర్సన్ విక్టర్ ఇమ్మానియేల్ స్పందిస్తూ అర్జీ ను దాఖలు చేసుకుంటే వారికి ఈ అవకాశం లభించేలా చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ సందర్భంగా దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ మన బోతుల శ్రీరామ మాట్లాడుతూ దాసరి కులస్తులే కాక ఎం బీ సీ సంబంధించిన వారు క్యాస్ట్ సర్టిఫికెట్, కరెంటు బిల్లు ,ఆధార్ మరియు జీవో కాపీల తో సంబంధిత విద్యుత్ అధికారులకు అర్జీలను అందించి 100 యూనిట్ల ఉచిత విద్యుత్తును పొందాలని కోరారు. ఫార్మర్స్ సొసైటీ మాజీ అధ్యక్షులు కోలపల్లి వెంకటేశ్వరరావు (బుల్లి బాబు) విద్యుత్ అదాలతో పాల్గొని తమ అపార్ట్ మెంట్ కు విద్యుత్ కనెక్షన్ కోసం గత నెల 18వ తేదీన 13 లక్షలకు పైగా నగదును చెల్లించినా ఇంతవరకు కనెక్షన్ ఇవ్వలేదని ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను ఫిర్యాదు ద్వారా తీసుకువెళ్లారు. ఉన్నతాధికారులు దీనికి సంబంధించి వివరాలను స్థానిక అధికారుల నుంచి తెలుసుకొని సోమవారం లోగా కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపల్ వైస్ చైర్మన్. హాఫీ జున్నీసా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ లు సదస్సులో పాల్గొని పట్టణంలోని 17 వ వార్డులో. లోవోల్టేజ్ సమస్యతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం కాలేదని, అలానే వార్డులో మూడు స్తంభాలు దెబ్బతిని ఉన్నాయని వాటిని మార్చాలని అర్జీని దాఖలు చేశారు. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు సమస్య పరిష్కారానికి ఆదేశాలను జారీ చేశారు. పలువురు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి ఆదేశాలను జారీ చేశారు.ఈ సమావేశంలో విద్యుత్ అథారిటీ సాంకేతిక సభ్యులు డి కృష్ణ నాయక్, ఆర్థిక సంఘ సభ్యులు కే కృష్ణ, జిల్లా పర్యవేక్షణ అధికారి యు. హనుమయ్య, స్వతంత్ర సభ్యురాలు ఏ సునీత,జగ్గయ్యపేట నియోజకవర్గంలోని మండలాలకు సంబంధించిన విద్యుత్ అధికారులు, సర్కిల్లోని విద్యుత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. భారీ ఎత్తున విద్యుత్ అదాలత్ అవగాహన సదస్సు నిర్వహించినా విద్యుత్ అదాలత్ మరియు వినియోగదారుల సదస్సుకు స్పందన అంతంత మాత్రమే లభించింది. పదుల సంఖ్యలోనే సమస్యలు వచ్చాయి.



# బాణసంచా విక్రయ కేంద్రాన్ని తనిఖీలు చేసిన ఇంఛార్జి కలెక్టర్



హనుమాన్ జంక్షన్: ఏప్రిల్ 24 ( మనం న్యూస్.)ః రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్నం జిల్లా ఇంచార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ బాపులపాడు మండలంలోని కానుమోలు - ఆరుగోలను గ్రామాల మధ్య నూతనంగా ఏర్పాటు చేసిన విజయ కృష్ణ బాణసంచా విక్రయ కేంద్రంలో భద్రతా ప్రమాణాలపై అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విక్రయ కేంద్రంలో అమ్మకాలు, నిల్వ ప్రాంతాల్లో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలను ఆయన పరిశీలించారు.దుకాణ యజమానితో మాట్లాడి, అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. విక్రయ కేంద్రంలో నీటి సరఫరా వ్యవస్థ,నీటి నిల్వ కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు,జనరేటర్, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫైర్ అలారం వంటి అగ్నిమాపక భద్రతా పరికరాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. నీటి నిల్వ కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గుంటను పరిశీలించిన ఆయన, దాని స్థానంలో తప్పనిసరిగా కాంక్రీట్ ట్యాంక్ నిర్మాణం తక్షణం చేపట్టాలని ఆదేశించారు. లేదంటే నీరు భూమిలోకి ఇంకిపోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. అగ్నిమాపక భద్రతా సదుపాయాలు లేని గదుల్లో టపాసులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ చేయవద్దని స్పష్టం చేసిన ఇంచార్జి కలెక్టర్, ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని విక్రయదారులకు సూచించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి డి ఏసురత్నం, హనుమాన్ జంక్షన్ ఫైర్ ఆఫీసర్ వేమూరి అమరేశ్వరరావ్, హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ వెలుగుల సురేష్ ,బాపులపాడు ఇంచార్జ్ తహసిల్దార్ బి మల్లిక, హనుమాన్ జంక్షన్ ఫైర్ ఆఫీస్ రైటర్ కే వి వి ప్రసాద్ ,తదితరులు ఉన్నారు.

# రోడ్లపై పశువులను నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల ప్రమాదాలు



▶▶ నిర్లక్ష్యంగా పశువులను రోడ్డుపై వదిలే యజమానులపై క్రిమినల్ చర్యలు తప్పవు

మైలవరం ఏప్రిల్ 24 మనం న్యూస్: రాత్రి సమయంలో, పుల్లూరు గ్రామం నుండి మొరుసుమిల్లి గ్రామానికి వెళ్లే రహదారిపై ఒక రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పుల్లూరు గ్రామానికి చెందిన గేదెల యజమాని మందా శివన్నారాయణ తనకు చెందిన సుమారు 5 గేదెలను నిర్లక్ష్యంగా రోడ్డుపై వదిలి వేయడంతో, చీకటి కారణంగా అవి స్పష్టంగా కనిపించక, పుల్లూరు వైపు నుండి మొరుసుమిల్లి గ్రామం వైపు వెళ్తున్న ఏ పి 16 సి వై 6857 నంబరు గల మోటార్ సైక్లి ప్రయాణిస్తున్న కళ్యాణపు రాజేష్ మరియు కళ్యాణ ఏసుబాబు గేదెలను ఢీకొని రోడ్డుపై పడిపోవడంతో గాయాలపాలయ్యారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు, గేదెల యజమాని మందా శివన్నారాయణ పై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేయబడింది. గత సంవత్సరం వేసవి కాలంలో కూడా ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో, ఈ సంవత్సరం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు స్థానిక పోలీసులు, పశువైద్య శాఖ అధికారులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది సంయుక్తంగా పశువుల యజమానులకు పలుమార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఈ ఘటన జరగడం గమనార్హం. కాబట్టి, మండలంలోని పశువుల యజమానులు అందరూ రాత్రి సమయంలో తమ పశువులను రోడ్డుపై వదిలేయకుండా, ఇంటి వద్ద సురక్షితంగా కట్టివేసి తగిన జాగ్రత్తలు తీసుకొని రోడ్డు ప్రమాదాలను నివారించ వలసిందిగా పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంతర్జాతీయ స్కేటింగ్ పోటీల విజేతలను అభినందించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 24 (మనం న్యూస్): భవానీపురం కు చెందిన పెదిరెడ్ల చైత్ర దీపిక అనేక అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ కనబర్చింది. అనేక మెడల్స్. సాధించింది. తాజాగా ఏప్రిల్ 11 నుంచి 19 వరకు తైవాన్ లో నిర్వహించిన ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీలలో రెండు విభాగాల్లో ద్వితీయ స్థానం తెచ్చుకుని సిల్వర్ మెడల్స్, ఒక విభాగంలో తృతీయ స్థానం లో నిలిచి కాంశ్య మెడల్ సాధించింది. అదే విధంగా నగరానికి చెందిన దివ్యశ్రీ ఒక విభాగంలో ద్వితీయ శ్రేణి లో నిలిచి సిల్వర్ మెడల్ మరియు మరో విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి కాంశ్య పతకాన్ని సాధించింది. వీరిరువురూ శుక్రవారం సుజనా చౌదరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి ని కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు చైత్ర దీపిక, దివ్యశ్రీ లను అభినందించారు. భవిష్యత్ లో మరింత రాణించి మన రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని సుజనా చౌదరి కోరారు.

# తాడేపల్లి పరిధిలో ఇంధన కష్టాలు

▶▶ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు!

తాడేపల్లి, ఏప్రిల్ 24, మనం న్యూస్: తాడేపల్లి మండలం మరియు దాని పరిసర ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరత వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ముఖ్యంగా ఉండవల్లి సెంటర్ వంటి కీలక ప్రాంతాల్లోని పెట్రోల్ బంకుల్లో 'నో డీజిల్' బోర్డులు దర్శనమిస్తుండటంతో ప్రయాణికులు, రైతులు బెంబేలెత్తిపోతున్నారు. బంకుల్లో నిల్వలు నిండుకోవడంతో ఉన్న కొద్దిపాటి స్టాకు కూడా సిబ్బంది రేషన్ పద్ధతిలో విక్రయిస్తున్నారు. కొన్ని చోట్ల వాహనదారులకు 1000 రూపాయలకు మించి డీజిల్ పోసేది లేదని బంకు సిబ్బంది తెగేసి చెబుతున్నారు.

**డీజిల్ కోసం మూడు నాలుగు బంకులు తిరిగినా ఎక్కడా దొరకడం లేదు.**



ఉన్న చోట కూడా పరిమితి విధిస్తుండటంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారికి, వ్యవసాయ పనుల కోసం డీజిల్ అవసరమైన రైతులకు గత్యంతరం లేకుండా పోతోంది' అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారికంగా ఇంధన కంపెనీల నుండి సరఫరాలో అంతరాయం ఉందా లేదా బంకు యజమానులే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారా అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. రాజధాని ప్రాంతానికి అతి సమీపంలో ఉన్న తాడేపల్లి, ఉండవల్లి ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితి నెలకొనడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.ప్రస్తుత ఇంధన సంక్షోభంపై పౌర సరఫరా శాఖ మరియు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. బంకుల్లో తగినంత స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలపై ఆంక్షలు విధిస్తున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి

మైలవరం ఏప్రిల్ 24 మనం న్యూస్: రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారు. హెల్మెట్ ధరించడం మాత్రమే కాకుండా, దాని స్ట్రాప్ (చిన్ స్ట్రాప్) సరిగా బిగించడం కూడా తప్పనిసరి అని స్థానిక పోలీసులు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఒక వాహనదారుడికి హెల్మెట్ స్ట్రాప్ సరిగా బిగించక పోవడంతో, స్వయంగా సరిచేసి అవగాహన కల్పించారు. కేవలం హెల్మెట్ ధరించడం సరిపోదు - స్ట్రాప్ బిగించకుండా ఉంటే ప్రమాద సమయంలో హెల్మెట్ తల నుంచి జారిపోవచ్చు, ప్రాణాపాయం కలగవచ్చు. అదేవిధంగా రోడ్డు భద్రతను పెంపొందించేందుకు నో హెల్మెట్ - నో ఫ్యూయల్ విధానాన్ని కఠినంగా అమలు చేయబడుతుంది. హెల్మెట్ లేకుండా వచ్చిన వారికి పెట్రోల్ బంకుల వద్ద ఇంధనం అందించబడదు. ప్రజలు అందరూ ఈ విషయాన్ని గమనించి, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, స్ట్రాప్ సరిగా బిగించాలి, వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలి. అని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.




# పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు



▶▶ రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు ఎం. కృష్ణ తేజ

గుంటూరు, ఏప్రిల్ 24 :( మనం న్యూస్ ప్రతినిధి): రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపితానికి చర్యలు చేపట్టడం జరుగుతోందని రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు ఎం. కృష్ణ తేజ అన్నారు.జిల్లా పరిషత్ లో శుక్రవారం నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంలో కృష్ణ తేజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామీణ అభివృద్ధికి మూల స్థంభం అన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం కావడం అవసరమని అన్నారు. పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించి ప్రోత్సహించడం జరిగిందని తద్వారా ఉత్సాహంతో పనిచేయగలరని పేర్కొన్నారు. పంచాయతీలు కేవలం పథకాల అమలు వరకే పరిమితం కాకుండా స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు అధికారాలు సమకూర్చి ప్రతి గ్రామం అభివృద్ధి చెందే దిశగా కృషి చేస్తుందని చెప్పారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు నిర్వహణ, మ్యూజిక్ డ్రైన్ లు,పల్లె పండుగ, అడవితల్లి పథకం వంటి పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. రహదారులు,కాలువలు, పారిశుధ్యం తదితర కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఏ పథకం ప్రవేశపెట్టిన విజయం అవుతుందని,స్వర్ణ పంచాయతీ పథకం ద్వారా పన్ను వసూలు చేయడంలో దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని చెప్పారు. సోషల్ ఆడిట్ లు సైతం దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వ్యక్తులకు సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టిన,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు,జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్.కృష్ణ,.జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో హెల్మెట్ పై అవగాహన సదస్సు




జగ్గయ్యపేట ఏప్రియల్ 24: వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ధరించక పోవడం అనే చిన్న తప్పు ప్రాణాలకు పెనుముప్పుగా మారుతోందని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు అన్నారు. జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో లో జగ్గయ్యపేట ట్రాఫిక్ ఎస్ ఐ శ్రీనివాసరావు మరియు జగ్గయ్యపేట జి రాజు వారి సిబ్బంది తో కలిసి జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్.టి.ఆర్ సర్కిల్ వద్ద హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణ రక్షణ జరుగుతుందని, ప్రమాదాల సమయంలో తలకు గాయాలు తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. గతంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగిన ప్రమాదాల గురించి ఉదాహరణలతో తెలియజేసి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగంగా ప్రయాణించకూడదని సూచించాము. హెల్మెట్ ధరించని వారికి హెల్మెట్లు కొనిపించి అందించి, ఇకముందు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని చెప్పి సురక్షితంగా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శక్తి యాప్‌తో తప్పిన ప్రమాదం

**శక్తి యాప్ అలర్ట్తో క్షణాల్లో చేరుకున్న పోలీసులు**

**సాంకేతికతతో సురక్షితం శక్తి యాప్ ప్రభావం**

మంగళగిరి, ఏప్రిల్ 24, మనం న్యూస్ ః శక్తి యాప్ వినియోగంతో ఓ యువతి అత్యాచారయత్నం నుంచి తప్పించుకున్నట్లు మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. విజయవాడ బస్టాండ్లో ఆటో ఎక్కిన యువతిని చిన్న కాకాని సమీపంలో డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తిస్తూ అత్యాచారయత్నానికి పాల్పడగా, ఆమె శక్తి యాప్ ద్వారా సమాచారమిచ్చింది. వెంటనే స్పందించిన ఆయన నిందితుడు ఫణీంద్రను వెంబడించి పట్టుకుని యువతిని రక్షించినట్లు తెలిపారు...బెంగళూరు నుంచి అర్ధరాత్రి బయలుదేరి విజయవాడకు చేరుకున్న యువతి అప్రమత్తతతో ప్రమాదం నుంచి తప్పించుకుంది. గురువారం రాత్రి విజయవాడ బస్టాండ్లో ఓ ఆటో డ్రైవర్ మాయమాటలు చెప్పి ఆమెను తన వాహనంలో ఎక్కించుకున్నాడు..ఆటో మంగళగిరి దాటి చిన్న కాకాని సమీపానికి చేరుకున్న తర్వాత డ్రైవర్ యువతిపై అసభ్యంగా ప్రవర్తిస్తూ అత్యాచారయత్నానికి పాల్పడినట్లు తెలిసింది. భయాందోళనకు గురైన యువతి సమయోచితంగా శక్తి యాప్ ద్వారా పోలీసులకు సమాచారాన్ని చేరవేసింది.సమాచారం అందుకున్న మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ వెంటనే పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని యువతిని రక్షించారు. ఈ క్రమంలో నిందితుడు పారిపోవడానికి యత్నించగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. నిందితుడు ఫణీంద్రగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.యువతిని సురక్షితంగా ఆమె స్వస్థలానికి చేర్చినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ వినియోగం ఎంత ప్రభావవంతంగా ఉంటుందో ఈ ఘటన స్పష్టంచేసిందని గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ పేర్కొన్నారు.



# టెక్ ఆధారిత ట్రస్టీ విజన్ను ముందుకు తీసుకెళ్లేలా ప్రిజంను ఆవిష్కరించిన యాక్సిస్ ట్రస్టీ



విశాఖపట్నం ఏప్రిల్ 24 మనం న్యూస్ : యాక్సిస్ బ్యాంక్ అనుబంధ సంస్థ, భారత్లో ట్రస్టీ సేవలందించే అగ్రగామి సంస్థ యాక్సిస్ ట్రస్టీ సర్వీసెస్ లిమిటెడ్ (ఏటీఎస్ఎల్) తమ సేవల డెలివరీని క్రమబద్ధీకరించుకుంటూ, క్లయింట్ ఎంగేజ్మెంట్ని మెరుగుపర్చుకునే లక్ష్యంతో డిజిటల్-ఫస్ట్ ప్లాట్ఫాం అయిన ప్రిజంను ఆవిష్కరించింది. ఫిన్టెక్ ఆధారిత ట్రస్టీగా మారే దిశగా యాక్సిస్ ట్రస్టీ ప్రస్థానంలో ఇదొక కీలకమైన ముందడుగు. డిజిటల్ ఆవిష్కరణలు, పరివర్తనపై గ్రూప్నకు గల నిబద్ధతకు నిదర్శనంగా యాక్సిస్ ట్రస్టీ సర్వీసెస్ లిమిటెడ్ ఎండీ సీఈవో రాహుల్ చౌదరితో కలిసి యాక్సిస్ బ్యాంక్ ఎండీ సీఈవో అమితాబ్ చౌదరి ఈ ప్లాట్ఫాంను లాంఛనంగా ప్రారంభించారు. ప్రక్రియలను సరళతరం చేయడం, పారదర్శకతను మెరుగుపర్చడం, వేగవంతమైన, సమర్ధమంతమైన విధంగా మార్కెట్ ఇంటరాక్షన్స్కి తోడ్పడేలా వ్యాపారాల నిర్వహణను సరళతరం చేయడంపై (ఈవోడీబీ)పై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) నిరంతరం దృష్టి పెడుతుండటానికి ప్రిజం ఆవిష్కరణ అనుగుణంగా ఉంటుంది. కీలకమైన క్లయింట్ ఇంటర్ఫేస్లను డిజిటైజ్ చేయడం, ట్రస్టీ సర్వీస్ వర్క్ఫ్లో, నిబంధనల అమలును మెరుగుపర్చాలన్న నియంత్రణ సంస్థ విజన్కి ప్రిజం ద్వారా యాక్సిస్ ట్రస్టీ క్రియాశీలకంగా మద్దతు కల్పిస్తోంది. మరింత సమర్ధవంతమైన, పారదర్శకమైన అనుభూతిని అందించే విధంగా రూపొందించబడిన ప్రిజం, కీలకమైన క్లయింట్ టచ్పాయింట్వ్యాప్తంగా టెక్నాలజీని అనుసంధానిస్తుంది. టర్నెరౌండ్ సమయాన్ని తగ్గించడం, రెస్పాన్సివ్నెస్ని మెరుగుపర్చడం, నిర్వహణ సామర్థ్యాలు, రెగ్యులేటరీ నిబంధనల అమలును మెరుగుపర్చడంలాంటి అంశాలకు ఈ ప్లాట్ఫాం సహాయకరంగా ఉండనుంది. ప్రిజం అనేది డిజిటల్ ఫస్ట్ విధానం ద్వారా ట్రస్టీ సర్వీసులను సరికొత్తగా తీర్చిదిద్దే దిశగా సాగుతున్న మా ప్రస్థానంలో కీలక మైలురాయిగా నిలుస్తుంది. ఫైనాన్షియల్ మార్కెట్లు విస్తరించే కొద్దీ, ట్రస్టీ యొక్క పాత్ర సంప్రదాయ పర్యవేక్షణ స్థాయి నుంచి క్లయింట్లకు మరింత కనెక్టెడ్, విశ్లేషణల ఆధారిత భాగస్వామి స్థాయికి స్థిరంగా మారుతోంది. ప్రిజం ద్వారా ఇంటరాక్షన్స్ని సరళతరం చేస్తూ, పారదర్శకతను పెంచుతూ, భాగస్వాములందరికీ నిరాటంకమైన, సమర్ధవంతమైన విధంగా సర్వీసులను అందించాలనేది మా లక్ష్యం. నిర్వహణ సామర్థ్యాలను పటిష్టం చేసుకుంటూనే క్లయింట్ అనుభూతిని మెరుగుపర్చే దిశగా ఈ ప్లాట్ఫాం ఒక ముందడుగు కాగలదు. యాక్సిస్ ట్రస్టీ ఎల్లప్పుడూ ఏఐ, అధునాతన అనలిటిక్స్ సహా వర్ధమాన టెక్నాలజీల సామర్థ్యాలను పరీక్షిస్తూ, రిస్క్ మానిటరింగ్ని మెరుగుపర్చుకుంటూ, స్మార్ట్ నిర్ణయాలు తీసుకోవడానికి దోహదపడుతూ, నిబంధనలు, గవర్నెన్స్ ఫ్రేమ్వర్క్లను అమలు చేయడానికి కట్టుబడి ఉంది. ఎప్పటికప్పుడు మారుతున్న రెగ్యులేటరీ అంచనాలకన్నా ఒక అడుగు ముందు ఉంటూ, విశ్వసనీయత, జవాబుదారీతనంలో అత్యుత్తమ ప్రమాణాలు నెలకొల్పేలా భవిష్యత్ పరిస్థితులకు సన్నద్ధంగా ఉండే ట్రస్టీ సంస్థగా ఎదగాలనే మా లక్ష్యానికి ఇది అనుగుణంగా ఉంటుంది, అని యాక్సిస్ ట్రస్టీ సర్వీసెస్ లిమిటెడ్ ఎండీ సీఈవో రాహుల్ చౌదరి తెలిపారు. ప్రిజంనకు క్లయింట్ ఇంటరాక్షన్కి సంబంధించిన నాలుగు ప్రధాన మూలస్తంభాలు ఉన్నాయి. స్మార్ట్ క్లయింట్ యాక్సెస్, సపోర్ట్: కీలకమైన సమాచారం, సర్వీసులకు సులభతరంగా యాక్సెస్ ఉంటుంది. క్లయింట్లు తమ సందేహాలను మరింత సమర్ధవంతంగా నివృత్తి చేసుకునేందుకు తోడ్పడుతుంది. క్రమబద్ధీకరించిన సర్వీస్ రిక్వెస్ట్ మేనేజ్మెంట్: క్లయింట్లు తమ సర్వీస్ రిక్వెస్ట్లను నిరంతరంగా లేవనెత్తేందుకు, ట్రాక్ చేసుకునేందుకు, మరింత మెరుగైన విజిబిలిటీ ఉండేలా చూస్తూ, వేగవంతమైన టర్నెరౌండ్, స్థిరంగా సర్వీసులను డెలివరీ చేసేందుకు తోడ్పడుతుంది. సమర్ధవంతమైన ప్రాసెస్, ట్రాన్సాక్షన్ సపోర్ట్: డాక్యుమెంటేషన్, వర్క్ఫ్లోవ్యాప్తంగా సులభతరంగా నావిగేట్ చేసేలా ప్రాసెస్, లావాదేవీలకి నిరంతర తోడ్పాటును అందిస్తుంది. ఇంటిగ్రేటెడ్ కాంప్లయెన్స్, రెగ్టెక్ ఎనేబుల్మెంట్: ఆటోమేటెడ్ కాంప్లయెన్స్ క్యాలెండర్లు, సకాలంలో రిపోర్టుల దాఖలు, ఇంటెలిజెంట్ అలర్టుల దన్నుతో రెగ్యులేటరీ అవసరాలకు అనుగుణంగా ఉంటూ, పారదర్శకత, నియంత్రణను పెంపొందించుకోవడంలో క్లయింట్లకు తోడ్పడేలా నిబంధనల అమలును మరింత సమర్ధవంతంగా నిర్వహించుకునేందుకు సహాయపడుతుంది. గత కొన్నేళ్లుగా ఆటోమేషన్, డిజిటల్ డాక్యుమెంటేషన్, ఇప్పుడు టెక్నాలజీ ఆధారిత క్లయింట్ సర్వీసింపై నిర్దిష్టంగా పెట్టుబడులు పెడుతూ యాక్సిస్ ట్రస్టీ సర్వీసెస్ లిమిటెడ్ తన సేవలను మరింత పటిష్టం చేసుకోవడాన్ని కొనసాగిస్తోంది. ప్రిజం ఆవిష్కరణతో సత్వరం స్పందిచగలిగే సామర్థ్యాలపై, క్లయింట్లకు దీర్ఘకాలికంగా విలువను జోడించడంపై ప్రధానంగా దృష్టి పెట్టే కొత్త తరం ట్రస్టీగా యాక్సిస్ ట్రస్టీ తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది.

# మారుతినగర్లో ఆక్రమణలు, గ్యాస్ గౌడౌన్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవికి వినతి

- **ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వినతి పత్రం అందజేసిన ఉద్యోగులు**
- **పాత పుస్తకాల దుకాణదారులు అద్దె చెల్లింపు గడువు ఇప్పించాలని కోరగా, వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**
- **గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు పశ్చిమ ఏప్రిల్ 24 (మనం న్యూస్ ప్రతినిధి)ః గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుండి పెద్ద సంఖ్యలో అర్జీలు స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను వెంటనే పరిగణలోకి తీసుకున్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సంప్రదించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మారుతినగర్ ఆర్చి నుండి గ్యాస్ గౌడౌన్ వరకు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు పెరిగి పాదచారులు, వాహనదారులకు ప్రాణాపాయం ఏర్పడుతున్నదని స్థానికులు ఫిర్యాదు చేశారు.అదే ప్రాంతంలో చెత్తను నిర్లక్ష్యంగా రోడ్లపై వేయడం వల్ల తీవ్ర దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అదేవిధంగా 110 కుటుంబాలు నివసించే ప్రాంతంలో గ్యాస్ గౌడౌన్ ఉండటం ప్రమాదకరమని, దానిని వేరే ప్రాంతానికి తరలించాలంటూ వినతిపత్రం అందజేశారు. గుంటూరు ఏటి అగ్రహారానికి చెందిన షేక్ ఖాళీసావలి రోడ్డు విస్తరణలో తన ఇల్లు కోల్పోయినప్పటికీ ఇప్పటి వరకు జీఎంసీ నుండి టీడిఆర్ బాండ్లు అందలేదని, తనకు న్యాయం చేయాలని కోరారు. గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో 10-15 సంవత్సరాలుగా తక్కువ జీతాలతో పనిచేస్తున్న సుమారు 1633 మంది అవుట్సోర్సింగ్ టీచర్లు, లెక్చరర్లు తమ పోస్టులను రెగ్యులర్ చేయాలని లేదా ఇఖ్ఖీఖ కింద మార్చాలని వినతిపత్రం సమర్పించారు. 21వ వార్డు యతిరాజు కాలనీలో తాగునీటి సరఫరా సక్రమంగా లేక మహిళలు ఫిర్యాదు చేయగా,ఎమ్మెల్యే వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. అరండల్ పేట 1వ లైన్లో ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్లో పాత పుస్తకాల వ్యాపారం చేస్తున్న లబ్ధిదారులు తమ ఆర్థిక ఇబ్బందులను వివరించారు. శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం,రహదారి మూసివేతలు,ఆన్లైన్ వ్యాపారం ప్రభావం,కరోనా తర్వాత పరిస్థితుల వల్ల తమ వ్యాపారం తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపారు.అద్దె బకాయిలు చెల్లించలేని స్థితిలో ఉన్నందున గడువు ఇవ్వాలని కోరగా, ఎమ్మెల్యే రెవెన్యూ ఇన్స్పెక్టర్తో మాట్లాడి వారికి గడువు మంజూరు చేయించారు. అనంతరం 36వ డివిజన్లో నెలకొన్న సమస్యలపై అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. డ్రైనేజీ,రోడ్లు,శానిటేషన్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ. ప్రతి శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నామని తెలిపారు.తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని,కొంత సమయం పట్టే సమస్యలపై స్పష్టమైన వివరణ ఇచ్చి ప్రభుత్వం విధానాల ద్వారా పరిష్కారం అందిస్తున్నామని చెప్పారు.ఉద్యోగ నియామకాలు,అవుట్సోర్సింగ్ సిబ్బంది సమస్యలు, బదిలీలకు సంబంధించిన వినతులు అధికంగా వస్తున్నాయని వివరించారు.36వ డివిజ్న ప్రత్యేక దృష్టి.శ్యామలనగర్ ప్రాంతంలో ఖాళీ స్థలాల వల్ల డ్రైనేజీ సమస్యలు, చెత్త పేరుకుపోవడం వంటి సమస్యలను గుర్తించి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. శానిటరీ ఇన్స్పెక్టర్లకు బాధ్యతలు అప్పగించి పరిస్థితిని మెరుగుపరిచే చర్యలు తీసుకున్నామని చెప్పారు.నేలపై ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయడానికి పోల్స్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. కొన్ని రోడ్ల పనులు అంచనా దశలో ఉండగా త్వరలో టెండర్ల ద్వారా ప్రారంభమవుతాయని వెల్లడించారు.అలాగే కుక్కల సమస్యపై కమ్యూనిటీ ఫీడింగ్ సెంటర్ల ఏర్పాటు ద్వారా పరిష్కారం చూపే దిశగా జీఎంసీతో కలిసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్యను వేగంగా పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని,ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిపాలన అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యకు పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# శంకర్ విలాస్ వంతెన పనులు ఈ ఏడాది చివరికల్లా అయ్యేలా కాంట్రాక్ట్ నిర్మాణ సామాగ్రి కార్మికులు సిద్ధం చేసుకోవాలి



గుంటూరు నగర పాలక సంస్థ ఏప్రిల్ 24 (మనం న్యూస్ ప్రతినిధి): గుంటూరు నగరానికి కీలకమైన ప్రాజెక్ట్ లను రోజువారీ, నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకొని, అందుకు తగిన విధంగా వేగంగా చేపట్టడానికి సదరు శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్3, మిర్చి యార్డ్ దగ్గర ఫ్లైఓవర్ నిర్మాణం, గుంటూరు రూరల్ ప్రాంతాల్లో ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణం, శంకర్ విలాస్ ఆర్ఓబీ నిర్మాణం, బిఆర్ స్టేడియం మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణ అభివృద్ధి పనులపై ఆయా విభాగాలు, జిఎంసి అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రస్తుతం నగరంలో చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ లు గుంటూరు నగరానికి తలమానికంగా నిలుస్తాయని, అందుకు తగిన విధంగా నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూనే, ప్రతి పనికి తగిన కాలపరిమితి విధించుకొని చేయాలన్నారు .శంకర్ విలాస్ వంతెన పనులు ఈ ఏడాది చివరికి పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్ నిర్మాణ సామగ్రి, కార్మికులను సిద్దం చేసుకోవాలని స్పష్టం చేశారు.మే నెల చివరికి పిల్లర్ల నిర్మాణం పూర్తి కావాలని, పనులు జరిగే సమయంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. నిర్మాణ మార్కింగ్ ప్రాంతాన్ని క్లియర్ చేసి, త్వరలోనే ఆర్బి కి నిర్మాణ పనులకు అప్పగించేలా పట్టణ ప్రణాళిక అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు.పిల్లర్ల నిర్మాణ పనులతో పాటే నిర్దేశిత 21 శ్లాబ్ లను కూడా చేసుకోవాలన్నారు.వర్షాలు ఎక్కువగా కురిసే లోపే మెజార్టీ వర్క్ పూర్తీ కావాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్3 పనులు మందకొడిగా జరుగుతున్నాయని,జూలై చివరి పూర్తి చేసే లక్ష్యంతో పనులు జరగాలని స్పష్టం చేశారు.కేవలం 2 కల్వర్ట్ ల నిర్మాణమే ప్రారంభించారని, మిగిలిన 8 తక్షణం ప్రారంభించేలా ప్రజారోగ్య ఇంజినీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ తో మాట్లాడాలన్నారు. రోడ్ కి ఇరువైపులా ఉన్న డ్రైన్ నిర్మాణం కూడా ప్రారంభించాలని,ప్రతి పనిని 15 రోజులకు షెడ్యూల్ చేసుకోవాలన్నారు.మిర్చి యార్డ్ దగ్గర ఫ్లై ఓవర్ పనుల్లో వేగం ఉండేలా కాంట్రాక్టర్ చేపట్టాలని, సదరు ప్రాంతంలో నిర్మాణ పనులకు ఏ అడ్డంకులు లేవన్నారు.గుంటూరు రూరల్ ప్రాంతాలను మంజూరు అయిన ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణ పనులు మొదలు పెట్టడంతో పాటు అంకిరెడ్డిపాలెం,పెద్ద పలకలూరులలో ఈఎల్ఎస్ఆర్ నిర్మాణాలకు స్థల గుర్తింపు చేపట్టాలన్నారు. బిఆర్ స్టేడియం అభివృద్ధి పనులపై సమీక్షిస్తూ, పనుల వేగవంతంకు జిఎంసి నుండి పర్యవేక్షణకై ఈఈ, డిఈఈ, ఏఈలకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇస్తామన్నారు.6 నెలల్లో పనులు పూర్తి అయ్యేలా డిఎస్డీఓ పనుల వేగవంతంకు శాప్.జిఎంసి అధికారులు,కాంట్రాక్టర్ తో సమన్వయం చేసుకోవాలన్నారు. సమావేశాల్లో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ డి.శ్రీనివాస్,జిఎంసి సిటి ప్లానర్ రాంబాబు,ఎస్ఈ వెంకటేశ్వరరావు, డిఎస్డీఓ అఫ్రోజ్ ఖాన్,ఆర్బి ఈఈ విశ్వనాధరెడ్డి,డిఈఈ చిన్నయ్య, జిఎంసి ఈఈ విష్ణు,ఎన్హెచ్ఐ ఏఈ ఆయా ప్రాజెకట్స్ కాంట్రాక్టర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముగిసిన నేతన్నల నిరహార దీక్షలు

**నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరవింప చేసిన నేతలు**

**2నెలల్లో సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం**

మంగళగిరి, ఏప్రిల్ 24, మనం న్యూస్: ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర చేనేత కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 48 గంటలు నిరాహార దీక్షలు శుక్రవారం ఉదయం ముగిశాయి. బుధవారం ప్రారంభమైన ఈ దీక్షలను ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు, విద్యా సంస్థల అధినేత నక్కిన చిన వెంకటరాయుడు, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జొన్నదుల వరప్రసాద్ లు దీక్షలలో కూర్చున్న వారికి నిమ్మరసం అందించి దీక్షలను విరమింప చేశారు. దీక్షలలో కూర్చున్న పిల్లలమర్రి బాలకృష్ణ, బండారు ఆనంద ప్రసాద్, బూడిద జోగేశ్వరరావు, చల్ల చిన్న వీరభద్రుడు, కాసా కోటేశ్వరరావు, గద్దె హేమ సుందర రావు, రామనాదం పూర్ణచంద్రరావు, పముజుల హరి, గొట్టుముక్కల బాలాజీ, ఓర్సు వీర భాస్కర్, కట్ట రమేష్, గోరు రాజు, మోడం సూరి అప్పారావు, దొడ్డి సురేష్ లకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేనేత పరిశ్రమలకు గుర్తింపు లేకుండా పాలకులు వ్యవహరించడం సరికాదని చెప్పారు. కేవలం సాఫ్ట్వేర్ వారికే ప్రాధాన్యం ఇవ్వడం సరి కాదని, చేనేత కు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం చేనేత రక్షణకు కృషి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ముందు తమ డిమాండ్లను అత్యంత స్పష్టంగా ఉంచారు. ముఖ్యంగా చేనేత సహకార సంఘాలకు రావాల్సిన యార్న్ సబ్సిడీ, పావలా వడ్డీ మరియు రిబేట్ రూపంలోని 203 కోట్ల రూపాయల బకాయిలతో పాటు, కార్మికులు దాచుకున్న 27 కోట్ల రూపాయల త్రిఫ్ట్ ఫండ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ఎనిమిది నెలలుగా నిలిచిపోయిన 'నేతన్న భరోసా' నిధులను వెంటనే చెల్లించడంతో పాటు, రాబోయే బడ్జెట్లో చేనేత రంగానికి కనీసం 2000 కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు.మౌలిక సదుపాయాల విషయానికి వస్తే, ఎటువంటి నిబంధనలు లేకుండా అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందించాలని, మంగళగిరి నియోజకవర్గంలో హామీ ఇచ్చిన విధంగా 20 వేల మందికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని నేతలు పట్టుబట్టారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, హ్యాండ్లూమ్ రిజర్వేషన్ చట్టం ప్రకారం కేటాయించిన 11 రకాల వస్త్రాలను పవర్ లూమ్ మగ్గాలపై నేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. నూలు ధరలను అదుపు చేస్తూ మిల్లుల నుండి 30 శాతం చిలప నూలు సరఫరా అయ్యేలా చూడాలని, రంగులు మరియు జరీపై సబ్సిడీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి రక్షణ కోసం ఆప్కో ద్వారా వస్త్రాలను వెంటనే కొనుగోలు చేసి నగదు చెల్లించాలని, ప్రభుత్వ హాస్టళ్లు మరియు సంక్షేమ గృహాలకు అవసరమైన దుస్తులను కేవలం చేనేత నుండే సేకరించాలని నేతలు సూచించారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మజూరీలను పెంచాలని డిమాండ్ చేస్తూనే, ప్రస్తుత చేనేత శాఖ కమిషనర్ను బదిలీ చేసి కార్మికుల పట్ల సానుభూతి ఉన్న అధికారిని నియమించాలని వారు స్పష్టం చేశారు. 2 నెలల్లో సమస్యలకు పరిష్కారం లభించని పక్షంలో 'చలో అమరావతి' కార్యక్రమం ద్వారా పోరాటాన్ని ఉధృతం చేస్తామని నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం భాస్కరయ్య, సిపిఐ నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, కట్ట శివ దుర్గారావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలనుకొండ శివాజీ, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం కార్యదర్శి వెంకటరావు, చేనేత సంఘాల నాయకులు శివ దుర్గారావు, కూరపాటి కోటేశ్వరరావు బట్టూరి మోహన్ రావు మయూరి సంస్థ అధినేత వింజమూరు శ్రీనివాసరావు, బత్తుల మోహనరావు, కూరపాటి కోటేశ్వరరావు, డోకుపర్తి రామారావు, కొండేటి కుమారి, కొతవరపు వెంకటేశ్వరరావు, పంచల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# మేడేను ఘనంగా నిర్వహించాలి




**నేడు జరిగే ఇళ్ల స్థలాల కోసం జరిగే ధర్నాకు తరలిరండి**

మంగళగిరి, ఏప్రిల్ 24, మనం న్యూస్ : మంగళగిరి పట్టణంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. శుక్రవారం రాత్రి మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో పట్టణ సిఐటియు విస్తృత సమావేశం జరిగింది. సమావేశానికి సిఐటియు నాయకులు కె బుజ్జిబాబు అధ్యక్ష వహించారు. చెంగయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. శ్రమకు తగ్గ వేతనాలు పెరగడం లేదని అన్నారు. అన్ని రంగాల కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని అన్నారు. లేబర్ కోడ్స్ అమలు జరుగుతున్న తరుణంలో కార్మిక హక్కుల కోసం శ్రామిక దినమైన మేడేను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన ఎం టి ఎం సి కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు సాధనకై జరిగే ధర్నా కార్యక్రమానికి కార్మికులు పెద్ద సంఖ్యలో అర్జీలతో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఇళ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చమని జరిగే ధర్నాకు కదలిరావాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు టి శ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు గతంలో సాధించుకున్న సంక్షేమ బోర్డు నిధులు దారిమలుతున్నాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తామని చెప్పి చేయడం లేదని అన్నారు. ఇటీవల కొన్ని అమలు చేస్తామని చెప్పి దరఖాస్తులు తీసుకుంటున్నారని వాటిని భవన నిర్మాణ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బాలాజీ, భావన నిర్మాణ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి షేక్ జానీ భాష, వివిధ కార్మిక సంఘాల నాయకులు రవి, శివ, ఎం సీతారామయ్య, వై శివ నాగేశ్వరరావు, జి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పనిచేసిన వ్యక్తి షంషేర్ ఖాన్




**మంగళగిరి, ఏప్రిల్ 24, మనం న్యూస్ః** పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పనిచేసిన వ్యక్తి షంషేర్ ఖాన్ అని సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు అన్నారు. శుక్రవారం సిపిఎం పట్టణ నాయకులు షంషేర్ ఖాన్ 10 వర్ధంతి సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షంషేర్ ఖాన్ చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలవమాలవేసి నివాళులర్పించారు. రాఘవులు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మంగళగిరి పట్టణంలో బాపనయ్య నగర్ ఏర్పాట్లు కీలక పాత్ర వహించారని అన్నారు. మైనార్టీ హక్కుల కొరకు నిరంతరం పోరాటం చేశారని అన్నారు. సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ పేద ప్రజల కోసం పనిచేసిన షంషేర్ ఖాన్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై కమలాకర్, ఏం బాలాజీ, సిపిఎం నాయకులు బి స్వామినాథ్, అన్వర్ ఖాన్, అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

- **అర్హులందరికీ సంక్షేమ ఫలాలు**
- **గుంటూరు తూర్పులో ప్రజా దర్బార్ నిర్వహణ**
- **అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే**

**గుంటూరు తూర్పు ఏప్రిల్ 24 (మనం న్యూస్ ప్రతినిధి)ః** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే అవకాశం ప్రజాదర్బార్ ద్వారా కలిగిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు.జగన్ ప్రభుత్వంలో సెంటు స్థలం ఇచ్చామని పట్టా చేతిలో పెట్టారు.కానీ స్థలం ఎక్కడ ఉందో చూపించ లేదని, రేషన్ కార్డులు,పింఛన్లపై ఎమ్మెల్యే నసీర్ కు అర్జీలు అందజేశారు. వివిధ సమస్యలపై అర్జీలు దాఖలు కాగా కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే నసీర్ ఫోన్ లో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపడతామని అర్జీదారులకు హామీ ఇచ్చారు.త్వరలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని, పెద్ద ఇల్లు ఉందని,ఇలా ఏవేవో కుంటిసాకులు చెప్పి పింఛన్లు, రేషన్ కార్డులకు ఎగనామం పెట్టారని తెలిపారు.దీంతో ప్రజాదర్బార్ లో ఎక్కువ శాతం పింఛన్లు,రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్ పెంచితే,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచామని తెలిపారు.రాష్ట్రంలో అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే కడుపు నిండా ఆహారం పెట్టే గొప్ప పథకానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. అగ్గిపెట్టెలులాంటి సెంటు భూమి ఇచ్చి నిరుపేదల జీవితాలతో ఆడుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేసి ప్రజలతో శభాష్ అనిపించుకున్నారని వివరించారు.గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కేవలం 18 నెలల కాలంలోనే మెగా జాబ్ మేళా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామని, ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే సంకల్పంతో పని చేస్తున్నామని చెప్పారు.ఏ సమస్య వచ్చినా గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.



## ఉత్తమ చేతిరాతలో రాష్ట్ర స్థాయి ప్రతిభ అవార్డ్ పొందిన లంకా నవదీప్

**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 24 ( మనం న్యూస్)ః** రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఉత్తమ చేతిరాత పోటీలలో హనుమాన్ జంక్షన్కు చెందిన సాయి గీతాంజలి లో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థి లంకా నవదీప్ ప్రతిభ చాటాడు.ఈ పోటీల్లో అతను రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు.లంకా నవదీప్ శ్యామ్ ప్రకాష్ కుమారుడు,చిన్న వయస్సులోనే చక్కని చేతిరాతతో ప్రత్యేక గుర్తింపు పొందాడు. ఈ విజయం ద్వారా తన పాఠశాలకు తల్లిదండ్రులకు గౌరవాన్ని తీసుకువచ్చాడు. నవదీప్ సాధించిన ఈ విజయంపై ఉపాధ్యాయులు, స్థానికులు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా - ప్రజా దర్బార్

**నిత్యం తాము ప్రజల సమస్యల స్వీకరణ కొనసాగించడమే కాకుండా, ప్రతి శుక్రవారం నాడు ప్రత్యేకంగా ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజల నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు తీసుకుంటూ ఉన్నాం సెంట్రల్ ఎమ్మెల్యేవి –బొండా ఉమా**

**విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 24 (మనం న్యూస్)ః** ప్రజా సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాను బొండా ఉమా ' సింగ్ నగర్ లోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు , ప్రభుత్వ విప్, నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రజల సమస్యల స్వీకరణ పరిష్కారాల కోసం 'ప్రజాదర్బార్ కార్యక్రమం' ( పి జి ఆర్ ఎస్ ) నిర్వహించి వచ్చినటువంటి అర్జీలను తీసుకోవడం జరిగినది..ఈ సందర్భంగా బొండాఉమా మాట్లాడుతూ:- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో తాను, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం నిత్యం పని చేస్తుందని, ప్రతి శుక్రవారం స్పెషల్ డేగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో 'గ్రీవెన్స్ డే'గా కార్యక్రమాన్ని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే విధంగా రూపొందించి, నేరుగా ఎమ్మెల్యే లు, ఎంపీ లు ప్రజలు తమ కష్టాలను, అవసరాలను నేరుగా మా దృష్టికి తీసుకురావడానికి ఒక వేదిక అని.ప్రజలు తమ విభిన్న అవసరాలతో మా వద్దకు వస్తున్నారు అని, ఇళ్ల కోసం, పింఛన్ల మంజూరు కోసం, వికలాంగుల ట్రై సైకిల్స్ కోసం, తల్లికి వందనం, ఆర్థిక సహాయాలు, స్వయం సహాయక బృందాలకు మద్దతు కోసం, చిరు వ్యాపారులైన దోపుడు బండ్ల వారికి ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఇలా అన్ని రకాల వినతులను తెలియజేస్తున్నారని.తాము ఇక్కడ పరిష్కరించగలిగిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నాం, ప్రభుత్వ విధానాలకు సంబంధించిన లేదా ఉన్నతాధికారుల జోక్యం అవసరమైన సమస్యలను ప్రభుత్వానికి పంపించే ఏర్పాటు కూడా చేసి మున్సిపల్, కార్పొరేషన్, డిప్యూటీ కమిషనర్లు, బీసీ డిపార్ట్మెంట్ వాళ్ళు సహా దాదాపు 10 మంది అధికారులు ఇక్కడే మా కార్యాలయంలో కూర్చొని సమస్యలను పరిష్కరిస్తున్నారు అని, వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డు చేసి, ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించడం జరుగుతుంది అని, దాని పరిష్కారం వచ్చే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకుంటు, ఇలా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం దొరుకుతా ఉంది అని, ఎన్నికల ముందు ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, సూపర్ సిక్స్ హామీలన్నిటిని కూడా నెరవేరుస్తున్నాం పింఛన్లు పెంచుతామని ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి , ఉదయం 6:00 గంటలకే ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నాము అని.'అన్న క్యాంటీన్లు' తిరిగి ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం అని, 'తల్లికి వందనం' పథకం పేరు మీద ఎంత మంది పిల్లలుంటే అంతమందికి డబ్బులిస్తామని చెప్పి, తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లి ఖాతాలోకి పిల్లల సంఖ్యకు అనుగుణంగా డబ్బులు జమ చేశాం అని, 'రైతు నేస్తం' పథకం తరపున రైతుకు 20 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే 2 వాయిదాలు రైతుల ఖాతాల్లో జమ చేసాం, గ్యాస్ సిలిండర్ల విషయంలో, ప్రతి మహిళకి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని చెప్పి ఆ 'మూడు గ్యాస్ సిలిండర్ల పథకం'ను విజయవంతంగా మొదలుపెట్టి, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నాం అని, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చి, రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని ఏర్పాటు చేశాం అని, ఇలా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నాము అని.త్వరలోనే, ప్రతి మహిళక్కి18,000 ఇస్తామని చెప్పిన హామీని కూడా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రస్తుతం ఆర్థికంగా కొంచెం ఇబ్బందులున్నప్పటికీ, వాటిని కూడా అధిగమించి, జనవరి నుంచి దానిని కూడా ఒక నిర్దిష్ట తేదీ పెట్టి మొదలు పెడతాం అని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ మాకు గుర్తుంది, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామని.ప్రజా ధర్బార్ లో ఇళ్ల నిర్మాణం విషయంలో ప్రజల నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి, గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాను శాసనసభ్యుడుగా ఉన్న సమయంలో టిట్కో ఇళ్ల కోసం ఎవరైతే డబ్బులు కట్టారో, వారందరికీ ఇళ్లను 2026 మార్చిలోపు అందరికీ కూడా గృహ ప్రయోజనాలు చేకూరేలా చూస్తాం అని, అట్లాగే, కొత్తగా స్థలాలను సేకరించి, ఇప్పుడు వచ్చిన అర్జీదారులందరికీ మళ్ళీ ఇళ్లను నిర్మించి ఇస్తాం అని, సొంత స్థలాలున్నటువంటి వాళ్ళకి 'బీఎల్సీ స్కీమ్' ( బి ఎల్ సి - బెనెఫిషరీ ) కింద్ద2,50,000 ఉచితంగా అందిస్తు1 కూడా అప్పుగా కాకుండా, పూర్తిగా ఉచితంగా 2,50,000 రూపాయలు వాళ్ళకిచ్చి, వాళ్ళు కూడా సొంత ఇల్లు కట్టుకోవడానికి అండగా ఉంటున్నామని.ఎన్డీఏ ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వం కాదు, పని చేసే ప్రభుత్వం అని, నిత్యం ప్రజల కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి రోజు అర్జీలు తీసుకుంటున్నాం, ప్రతిరోజు సమస్యలను పరిష్కరిస్తున్నాం, అయినప్పటికీ, శుక్రవారం నాడు 'స్పెషల్ గ్రీవెన్స్ డే'గా ఏర్పాటు చేసి దీంట్లో కూడా మరింత అంకితభావంతో ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని, ఒక బాధ్యతగా, ప్రజలకి జవాబుదారీగా ఉండేదానికి కృషి చేస్తు నిత్యం ప్రజలకు మేలు చేయడమే మా లక్ష్యం అని, ప్రజలు కూడా ఎవరు మంచి చేస్తున్నారు అనేది గమనించాలని, నిత్యం నియోజకవర్గ అభివృద్ధికై పనిచేస్తూనే ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో:- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దాసరి ఉదయశ్రీ, సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, మాజీ కార్పొరేటర్లు, స్వర్ణాంధ్ర 2047 టీమ్, సచివాలయ అడ్మిన్స్, తదితర అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# న్యాయసేవలో ఆదర్శం జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్








## హైకోర్టు చీఫ్ జస్టిస్ లిసా గిల్ ప్రసంశ

**అమరావతి, ఏప్రిల్ 24 (మనం ప్రత్యేక ప్రతినిధి):** న్యాయ సేవలో చిరస్మరణీయ సేవాస్ఫూర్తికి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆదర్శంగా నిలిచారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తిగా నియమితులై శనివారం బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ లిసా గిల్ ప్రసంశించారు.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్న జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఫుల్ కోర్టు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది.ఈ వీడ్కోలు కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ లిసా గిల్ మాట్లాడుతూ ప్రతిభావంతమైన న్యాయవేత్తగా,దూరదృష్టి కలిగిన పరిపాలకుడిగా,వినయం మరియు మానవీయ విలువల ప్రతిరూపంగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ నిలిచారని కొనియాడారు.వారి సేవలు ఆంధ్రప్రదేశ్ న్యాయ చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయని ప్రశంసించారు. 1964 ఏప్రిల్ 25న జన్మించిన జస్టిస్ ఠాకూర్ 1989లో న్యాయవాదిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు.న్యాయరంగంలో విశేష ప్రతిభ కనబరిచి 2011లో సీనియర్ అడ్వకేట్ హోదాపొందారన్నారు.అనంతరం 2013లో జమ్మూ కాశ్మీర్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారన్నారు.2022లో బొంబాయి హైకోర్టుకు బదిలీ అయ్యి అక్కడ కూడా విశిష్ట సేవలు అందించారన్నారు. తదుపరి 2023 జూలై 28న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించి న్యాయ వ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు.వారి పదవీకాలంలో న్యాయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం లభించిందన్నారు.ం ాష్ట్రవ్యాప్తంగా 38 కోర్టు భవనాల ప్రారంభోత్సవాలు జరిగాయని, 47 కొత్త న్యాయస్థాన భవనాలకు శంకుస్థాపనలు చేపట్టబడ్డాయన్నారు.జడ్జిల నివాస సముదాయాలు, జ్యుడీషియల్ అకాడమీ,అమరావతి మరియు విశాఖపట్నంలో అతిథి గృహాలు వంటి పలు ముఖ్య నిర్మాణాలు ఆయన చొరవతో ప్రారంభమయ్యాయన్నారు.కోర్టు హాళ్లలో ఎయిర్ కండిషనింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా న్యాయసేవల నిర్వహణకు మరింత అనుకూల వాతావరణాన్ని కల్పించారని జస్టిస్ లిసా గిల్ అన్నారు.నియామకాలు మరియు పరిపాలనా సంస్కరణల విషయంలో కూడా వీరి పదవీకాలం విశేషంగా నిలిచిందన్నారు. సాంకేతికత ఆధునికీకరణలో జస్టిస్ ఠాకూర్ ప్రత్యేక దృష్టి నిలిపారని జస్టిస్ లిసా గిల్ పేర్కొన్నారు.పేపర్లెస్ కోర్టులు,జడ్జెస్ డ్యాష్బోర్డ్,డిజిటల్ కాజ్ లిస్ట్ వ్యవస్థ,ఈ-షెడ్యూలింగ్, ఆన్లైన్ ఆర్టీఐ పోర్టల్, వర్చువల్ జస్టిస్ క్లాక్, ఆధునిక మొబైల్ యాప్, సౌకర్యవంతమైన అధికారిక వెబ్సైట్ వంటి అనేక సంస్కరణలు అమలు చేశారన్నారు.సుప్రీంకోర్టు మరియు హైకోర్టు తీర్పులను అనువాద రూపంలో ప్రజలకు అందుబాటులోకి తేవడం ద్వారా న్యాయ అవగాహన పెంపుకు కృషి చేశారన్నారు.

## న్యాయం ప్రజల హక్కు... చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

న్యాయ స్వాతంత్ర్యం ప్రజల హక్కు అని ఆ హక్కును పరిరక్షించే బాధ్యత న్యాయాన్ని నిష్పాక్షికంగా అందజేసే బాధ్యత న్యాయ వ్యవస్థపై ఉందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బాధ్యతల నుండి పదవీ విరమణ చేస్తున్న జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు.తన వీడ్కోలు సభలో ఆయన మాట్లాడుతూ న్యాయమూర్తి బాధ్యతలు అత్యంత క్లిష్టమైనవని, వినడంలో ఓర్పు, వ్యవహారంలో నిష్పాక్షికత, నిర్ణయాలలో ధైర్యం, ప్రవర్తనలో మర్యాద అవసరమని తెలిపారు.ప్రతి తీర్పు ప్రజల జీవితాలు స్వేచ్ఛలు భవిష్యత్తులను ప్రభావితం చేస్తుందనే అవగాహనతో పనిచేయడం న్యాయమూర్తి కర్తవ్యమన్నారు. పెరుగుతున్న కేసుల సంఖ్య న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అయితే అదే సమయంలో కోర్టులపై భారాన్ని పెంచుతోందని పేర్కొన్నారు.న్యాయం ఆలస్యం కాకుండా చూడటంలో న్యాయమూర్తులతో పాటు న్యాయవాదులకూ సమాన బాధ్యత ఉందని జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ స్పష్టం చేశారు. అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, అడ్వొకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వొకేట్స్ అసోషియేషన్ అధ్యక్షులు ప్రభునాథ్, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్ ద్వారకానాథ్ మాట్లాడుతూ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా న్యాయ వ్యవస్థకు ఉత్తమమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిష్ట్రార్ జనరల్ పార్థసారధి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు మరియు కార్యదర్శులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, రిజిస్ట్రీ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శివరామకృష్ణ క్షేత్రంనికి
# లక్షా వెయ్యి విరాళం

మనం న్యూస్ కోడూరుః కోడూరు మండలంలో నూతనంగా నిర్మిస్తున్న శివరామకృష్ణ క్షేత్రానికి కోడూరు మండలం విష్ణు నగర్ (ఐబిపేట) వాస్తవ్యులు కీర్తి శేషులు శ్రీ కోట లక్ష్మీ నారాయణ గారి కుటుంబ సభ్యులుకీర్తిశేషులు కోట వెంకట నరసయ్య కౌసల్య గార్లు మరియు వారి కుమారులు కీర్తిశేషులు కోట వెంకట చలపతి, కోట లక్ష్మీ నారాయణ గార్ల జ్ఞాపకార్థం కోట రాజ్యలక్ష్మి, కోట మహిజమ్మ గార్లు, కోట అనిల్ కుమార్ - వసుమతీజ గారి దంపతులు, చి ' కోమల శ్యామ్, చి' మహీపతి రాయ్ లు శివరామకృష్ణ క్షేత్ర పునర్నిర్మాణానికి 1,01,116/- విరాళాన్ని శివరామకృష్ణ క్షేత్ర కమిటీ వారికి అందజేశారు.కోడూరు లోని శివరామకృష్ణ క్షేత్రం పునర్నిర్మాణం లో భాగంగా... భారీ బడ్జెట్ తో పూర్తి గ్రానైట్ తో నిర్మిస్తున్న శివరామకృష్ణ క్షేత్రానికి.. కోడూరు గ్రామస్తులకు చిరపరిచితుల కోట లక్ష్మీ నారాయణ గారి జ్ఞాపకార్థం వారి మహిజమ్మ గారు, వారి కుమారుడు, కోడలు : కోట అనిల్ కుమార్ - వసుమతీజ గారి దంపతులు, మనవళ్ళు : చి ' కోమల శ్యామ్, చి' మహీపతి రాయ్ ...లు లక్షా వెయ్యి నూట పదహారు రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు.. అన్నం వెంకట సుబ్బారావు, బడే భావన్నారాయణ , అన్నం శివ శంకర్ , జూపూడి సుభా చంద్రబోస్, బడే భావన్నారాయణ, కోట వెంకట సుబ్బారావు, కొండవీటి రామకృష్ణ, ఉల్లి రంగారావు, అన్నం శివరామకృష్ణ గార్లు తదితరులు పాల్గొన్నారు. కోట అనిల్ కుమార్ గారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... కోడూరు శివాలయం పూర్తి గ్రానైట్ తో పునర్నిర్మించడానికి తమ వంతుగా లక్షా వెయ్యి నూట పదహారు రూపాయలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని.. అలాగే శివరామకృష్ణ క్షేత్ర నిర్మాణానికి కావాల్సిన నిధుల కోసం మా వంతు మేము కూడా కృషి చేస్తామని తెలియజేశారు ... కమిటీ సభ్యులు వారిని అభినందించి.. దుశ్శాలువతో సత్కరించారు.



## మంచి మనసుతో స్పందించి..
# గొప్ప మనసుతో చేయందించి


- పీ4కు స్ఫూర్తిగా నిల్చిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- ఎమ్మెల్యే సుజనా చౌదరి చేతుల మీదుగా పేద బీటెక్ విద్యార్థికి ల్యాప్ టాప్ బహూకరించిన కలెక్టర్ లక్ష్మీశ




( విజయవాడ, మనం బ్యూరో ): అధికారులు అంటే ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలను ప్రజలకు చెప్పడం, చేయించడం మాత్రమే కాదు.. అవసరమైతే ఆ అధికారులు గొప్ప మనసుతో సైతం ప్రజలకు సేవ, సాయం చేస్తారని నిరూపించారు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ . నెల రోజుల క్రితం మార్చి 21న కలెక్టర్ లక్ష్మీశ విద్యాధరపురంలోని అన్నా కాంటీన్ సందర్శనతో పాటు నాణ్యతను పరిశీలించేందుకు వెళ్ళారు.. ఆసమయంలో అక్కడ అన్నం తింటున్న ఒక విద్యార్థి తారసపడ్డాడు.. అతనితో జిల్లా కలెక్టర్ మాటామంతి భాగంగా అతని వివరాలు తెలుసుకున్నారు.. జక్కంపూడి వైఎస్సార్ కాలనీకి చెందిన ఒక చిన్న కార్మికుడి కుమారుడైన శ్రీనాథ్ భీమవరం విష్ణు కాలేజ్లో బీటెక్ మొదటి సంవత్సరం. చందువుతున్నాడు.. ఆర్థికంగా అంత స్తోమతలేని తనకు చదువుకునేందుకు ల్యాప్ టాప్ అవసరమని, అది లేనందున చదువులో ఇబ్బంది పడుతున్నట్లు శ్రీనాథ్ కలెక్టర్ కు తెలిపారు. .. నిరుపేద విద్యార్థి అయిన శ్రీనాథ్ అవసరాన్ని కలెక్టర్ లక్ష్మీశ గమనించారు. అతని వివరాలు తీసుకుని సరిగ్గా నెల రోజుల వ్యవధి లో శ్రీనాథ్ కు తన సొంత ఖర్చుతో కలెక్టర్ ల్యాప్ టాప్ కొనుగోలు చేశారు.. ఆ ల్యాప్ టాప్ ను శనివారం ఎమ్మెల్యే సుజనా చౌదరి చేతుల మీదుగా ఆ విద్యార్థికి అందచేశారు.. పీ4 కింద ఒక పేద విద్యార్థికి సాయం చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచారని కలెక్టర్ లక్ష్మీశను సుజనా చౌదరి అభినందించారు.. ఈ సందర్భంగా విద్యార్థి కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ లక్ష్మీశకు, ఎమ్మెల్యే సుజనా చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ఎంపీ చిన్ని లక్ష్యం

- నాగుల్ మీరా



విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 (మనం న్యూస్)ః పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం 49వ డివిజన్లో బడుగు వెంకన్న అద్వర్యంలో 19వ ప్రజాదర్బార్ ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె. నాగుల్ మీరా ముఖ్య అతిథిగా హాజరై, ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ ప్రజాదర్బార్లో ప్రధానంగా వృద్ధాప్య మరియు వితంతు పింఛన్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు, మరియు ఇళ్ల స్థలాల సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున అర్జీలు సమర్పించారు. గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న పింఛన్ల సమస్యలను, అర్హత ఉన్నా కార్డులు రాని విషయాన్ని బాధితులు నాగుల్ మీరా దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల కష్టాలను ఆలకించిన నాగుల్ మీరా.. పింఛన్లు, రేషన్ కార్డులు మరియు గృహ నిర్మాణ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అక్కడికక్కడే సచివాలయ సిబ్బందికి మరియు అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని, ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.ఎంపీ కేశినేని చిన్ని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ఇటువంటి ప్రజాదర్బార్ల ద్వారా క్షేత్రస్థాయిలో పరిష్కారం చూపుతున్నారని కొనియాడారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రభు దాస్ 49వ డివిజన్ అధ్యక్షులు బడుగు వెంకన్న, డివిజన్ ప్రధాన కార్యదర్శి దీపాంగి మధు, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు కామ దేవరాజ్, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుకాసి కిరణ్,ఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పాల మాధవ్,ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి రేగళ్ల లక్ష్మణ్ రావు, ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పేరాబత్తుల రమణ,ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పిళ్ళా శ్రీను, 49వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సభ్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నగరంలో డీసిల్టింగ్ ప్రక్రియను
# పూర్తిస్థాయిలో చేయండి

- నగర పలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 (మనం న్యూస్ )ః నగరంలో డీసెల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా సివిఆర్ ఫ్లైఓవర్, మిల్క్ ప్రాజెక్ట్, హెచ్ బి కాలనీ, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్, పున్నమిఘాట్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా సివిఆర్ ఫ్లైఓవర్ వద్దున్న మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్కడ ఎక్సలేటర్ ద్వారా డీసిల్టింగ్ పనులను శరవేగంగా చేయాలని అన్నారు. నగరంలో కూడా వాహనాల సంఖ్యను పెంచి, డిసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. తదుపరి హెచ్ బి కాలనీలో ఉన్న విఎంసి స్కేటింగ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. స్కేటింగ్ కోసం వచ్చే చిన్నారులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని, మెరుగైన సౌకర్యాలు వారికి అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. తదుపరి ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లో ఉన్న అన్నా క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు త్రాగునీటి సరఫరా ఆహారంలో నాణ్యత పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను అక్కడున్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు వారి అభిప్రాయంలో అన్ని బాగున్నాయని తెలిసాక సంతృప్తి చెందారు. నోడల్ ఆఫీసర్లు ప్రతిరోజు అన్న క్యాంటీన్ పరిశీలించి అక్కడ ఎటువంటి సమస్య తలెత్తనివ్వకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.తదుపరి పున్నమి ఘాట్, భవానిపురం లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన పర్యావరణ పరిరక్షణ వారోత్సవాల్లో పాల్గొన్నారు. మొక్కలను నాటి, ప్లాస్టిక్ నివారణకు ఏర్పాటుచేసిన డస్ట్ బిన్ లను ప్రారంభించారు. పర్యావరణ హితం కోసం లయన్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు అభినందించారు.ఈ పర్యటనలో ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గోపాలకృష్ణ, జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు లైన్స్ గవర్నర్ ఎల్ ఎన్ వి పి ఎస్ ఆంజనేయులు, ఫస్ట్ గవర్నర్ ఎలెక్ట్ ఎల్ ఎన్ శ్రీనివాసరెడ్డి, సెకండ్ గవర్నర్ ఎలెక్ట్ ఎల్ ఎన్ వై గాంధీ, ఫాస్ట్ గవర్నర్స్ లయన్ ఒక్కళ్లగడ్డ భాస్కర్ రావు, లయన్ దేవినేని జోనీ కుమారి, సభ్యులు పాల్గొన్నారు.



# విప్లవ వాగు ఛానెల్ మరమ్మతు పనుల ప్రారంభం



**▸▸ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు**

**తిరువూరు,ఎప్రిల్24,(మనం న్యూస్):** తిరువూరు మండలం విప్లవ వాగు సప్లై ఛానెల్ పూడికతీత, మరమ్మతు పనులను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ₹2.36 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ పనుల ద్వారా గానుగపాడు, జి.కొత్తూరు రైతుల పొలాలకు సాగునీరు సమృద్ధిగా అందనుంది. సాగునీటి రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీనివల్ల దిగుబడులు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు: హరీష్



**చందర్లపాడు,ఎప్రిల్24,(మనం న్యూస్):** చందర్లపాడు మండలంలోని మునగాలపల్లితో సహా మొత్తం 18 గ్రామ పంచాయతీల్లో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామ సభలు, అవగాహన ర్యాలీలు నిర్వహించడమే కాకుండా, గ్రామాల పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. పంచాయతీ సెక్రటరీ హరీష్ మాట్లాడుతూ.. 'గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు' అని, పల్లెలు అభివృద్ధి పథంలో నడిచినప్పుడే దేశం పురోగమిస్తుందని స్పష్టం చేశారు.

# నిబంధనల మేరకే పోర్టు రోడ్డులో కల్వర్టు పనులు

- **ఆర్‌బీ ఈఈ లోకేశ్వరరావు, డ్రైనేజీ జేఈ నజ్మా**
- **పనుల వివాదంపై క్లారిటీ ఇచ్చిన ఈఈ, జేఈ**
- **తన మాటలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేశారన్న ఈఈ**
- **కల్వర్టు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాం - ఈఈ**
- **అత్యవసర పనిగా కల్వర్టు పనులు చేపట్టామని వివరణ**
- **పూర్తి స్థాయి నాణ్యతా ప్రమామాణాలతోనే పనులు జరుగుతున్నాయి**




మచిలీపట్నం ఏప్రిల్ 24,(మనం న్యూస్): బందరు పోర్టు రోడ్డులో రైల్వే గేటు దాటిన తర్వాత చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని ఆర్‌బీ ఈఈ లోకేశ్వరరావు తెలిపారు. కల్వర్టు పనులపై జరుగుతున్న వివాదంపై శుక్రవారం సాయంత్రం ఆయన డ్రైనేజీ జేఈ సల్మాతో కలిసి నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కల్వర్టు నిర్మాణ పనులపై ఓ రాజకీయ పార్టీకి చెందిన ప్రతినిధులు తనను సంప్రదించగా డీఈ, ఎఈలతో మాట్లాడి తెలియజేస్తామని వారికి తెలిపానన్నారు. అయితే ఆ పనులు అనుమతులు లేకుండా చేపడుతున్నట్టు తాను చెప్పినట్టు వీడియోలు ఎడిట్ చేసి వివిధ మాధ్యమాల్లో ప్రసారం చేయడం తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ చర్యలను పూర్తిగా ఖండిస్తున్నానన్నారు. కల్వర్టు నిర్మాణ పనులను తాను క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతోపాటు సంబంధిత అధికారులతో సమీక్షించామన్నారు. నగర ముంపు సమస్య పరిష్కారానికి గాను అత్యవసర పనిగా ఈ పనులు చేపడుతున్నామన్నారు. తమ శాఖ అధికారులు పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తున్నారని వివరించారు. అనుభవం కలిగిన రిజిస్టర్డ్ కాంట్రాక్టరే ఈ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపడుతున్నారన్నారు. అత్యవసర పనులు ప్రభుత్వం నుండి అనుమతులు రాకముందే చేపట్టే అవకాశం ఉందన్నారు. దానిలో భాగంగానే కల్వర్టు నిర్మాణ పనులతోపాటు మరో పది రకాల పనుల అనుమతులకు 2025 జులై నెలలో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అయితే ఆ పనులకు అనుమతులు రాకపోవటంతో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు ఆ ప్రాంత రైతుల అవసరాన్ని పరిగణలోకి చేసుకుని మళ్లీ 2026 మార్చిలో ప్రత్యేకంగా కల్వర్టు నిర్మాణ పనుల అనుమతులకు ప్రభుత్వానికి ప్రతిపాదించామని తెలిపారు. పనులకు అనుమతులు తీసుకువచ్చే విషయమై మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. రోజుల వ్యవధిలోనే ప్రభుత్వం నుండి అనుమతులు వస్తాయన్నారు. డ్రైనేజీ జేఈ యండీ నజ్మా మాట్లాడుతూ మురుగు పారుదలకు ఇబ్బంది లేకుండా పరిసర ప్రాంతాల రైతుల అవసరాల అనుగుణంగా పనులు జరుగుతున్నాయన్నారు. నగరం నుండి ఎక్కువగా మురుగు వచ్చినా వెంటనే దిగువకు పారేలా కల్వర్టు పనులు జరుగుతున్నాయని ఆమె వెల్లడించారు.

# అక్రమణాలను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 24 (మనం న్యూస్):** నగర పోలీస్ కమీషనర్ శ ఎస్.వి.రాజ శేఖర బాబు . ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షీరిన్ బేగం. సూచనలతోవన్ ట్రాఫిక్ ఏ.సి.పి రామచంద్ర రావు గస్వీయ పర్యవేక్షణలో వన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ. ఉమమహేశ్వర రావు వారి వారి సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.వన్ టౌన్ మహా మండపం నుండి బ్రాహ్మణ వీధి, శివాలయం స్ట్రీట్ మీధుగా ఆర్.ఆర్.బ్యాంగిల్స్ వరకు పరిసర ప్రాంతాలలో రోడ్డుకి ఇరువైపులా పాదచారులకు, ద్విచక్ర వాహన దారులకు, ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న ఉన్న వివిధ రకాలైన షాపుల వస్తువులను తొలగించి, సదరు షాప్ ల యజమానులను పిలిచి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం అయినది.మరియు రోడ్డుమీద అడ్డదిడ్డంగా పెట్టి విక్రయిస్తున్న వివిధ రకమైన వస్తువులను తొలగించడం అయినది. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పోలీసు వారికి సహకరించి వ్యాపారం నిర్వహించాలని సదురు యజమానులందరి కి కౌన్సిల్ నిర్వహించడమైనది. ఈ యొక్క కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ఓంకార్ ,ఆర్.ఎస్.ఐ శ్రీధర్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



**శ్రీ శ్రీమన్నారాయణ దర్శించుకున్న మాజీ ఏఎంసీ కడవకోల్లు శ్రీ శ్రీమన్నారాయణ మహా యజ్ఞం కార్యక్రమాల్లో భాగంగా నేడు మాజీ ఏఎంసీ చైర్మన్ కడవకోల్లు నరసింహారావు దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ చైర్మన్ బురగడ్డ హరినాథ్ బాబు 108 హమగుండాల శ్రీమన్నారాయణ యజ్ఞ విశిష్టత తెలియజేసిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరి రామానుజ జీయర్ స్వామి వారు**

**- (మనం న్యూస్ కోడూరు)**

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**▸▸ సీఐ నాయుడు**

**నందిగామ,ఎప్రిల్24,(మనం న్యూస్):** నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. సీఐ నాయుడు, ఎస్ఐ మహతి ఆధ్వర్యంలో వాహనదారులకు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.



# విద్యార్థులకు ప్రోత్సాహకాలు



**విస్సన్నపేట,ఏప్రిల్ 24,(మనం న్యూస్):** విస్సన్నపేట మండలం తిరుపతమ్మ టెంపుల్ పాఠశాల 2025-26 విద్యా సంవత్సరంలో పాఠశాలకు ఎక్కువగా హాజరైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారు.మొదటి బహుమతి రూ. 1000, రెండో బహుమతి రూ.500 మూడో బహుమతి రూ.300ను గ్రామ పెద్దలు, పేరెంట్స్ కమిటీ సభ్యుల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆకుల రాధ, సత్యనారాయణ, చంద్రశేఖర్ రామినేని రామారావు, ఛైర్మన్ సురేశ్, ఉపాధ్యాయులు శ్రీవల్లి, మురళీకృష్ణ ఉన్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకం




- **రాష్ట్రంలో క్షేత్రస్థాయి అభివృద్ధి**
- **మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం ఏప్రిల్ 24,మనం న్యూస్ః పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకమైనదని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పథకాలు క్షేత్రస్థాయిలో అన్ని విధాల సక్రమంగా అమలయ్యేందుకు అందరూ బాధ్యత వహించి సహకారం అందించాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జరిగిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారుఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ 1993లో.పంచాయతీరాజ్ చట్టం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ వ్యవస్థని ఏర్పాటు చేసుకొని 1994 నుంచి అమలులోకి వచ్చిందన్నారుఈ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని నిర్వహించుకొని పంచాయతీల్లో చక్కటి ఫలితాలు చూపించిన వారికి అవార్డు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అవార్డులు వచ్చిన వారందరినిబి మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఉన్నానన్నారు. ఈ రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకురావడానికి ఒక కార్యక్రమాన్ని తయారు చేసుకుని. ఇవాళ బడ్జెట్ లో కూడా నిధులు కేటాయింపు చేసు చేసుకుంటున్నామన్నారు. మొట్టమొదటి నుంచి కూడా ముఖ్యమంత్రికి పంచాయతీ వ్యవస్థ మీద ఒక ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ ఉందన్నారు. .ఆనాడు మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం వచ్చిన రోజే నిజమైన స్వతంత్రం వచ్చిన రోజు అని చెప్పినటువంటి విధానం మనకందరికీ తెలుసు. గ్రామ స్వరాజ్యం అంటే పారిశుద్ధ్యం, మంచినీళ్లు వంటి మౌలిక వసతులు, కల్పించడమే అన్నారు.స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా ఇంకా చాలా గ్రామాల్లో కొన్ని గ్రామాలకి రోడ్డు కనెక్టివిటీ కూడా లేదంటే మనం అందరం ఒకసారి ఆలోచించాల్సిన విషయమన్నారు.అందుకనే ఈరోజు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని రకాలైనటువంటి మార్పులు తీసుకొస్తా ఉన్నా ఇంకా మార్పులు రావాల్సినటువంటి అవసరం ఉందన్నారు. నిరంతరం ఎంతో శ్రమతో గ్రామ అవసరాలు తీరుస్తూ చేస్తున్న సేవ అమూల్యమైనదని రుణం తీర్చలేనిదన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్న బడ్జెట్లో 22,942 కోట్ల రూపాయలు 2026-27 సంవత్సరానికి కేటాయించడం జరిగిందన్నారు. భారతదేశంలో మొట్టమొదటి సారిగా ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ కూడా మనం తీసుకొచ్చాం అని చెప్పి చూపించి దేశంలోనే అత్యధికంగా పెద్ద కిలోమీటర్ రోడ్డు వేసినటువంటి ఘనత ఆనాడు చంద్రబాబు నాయుడుదని కచ్చితంగా మనం చెప్పగలుగుతున్నామన్నారు. ఆనాడు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ కూడా వాటర్ ట్యాంకులు ఎన్ని సంవత్సరాలు అయిందో శుభ్రం చేసి వాటన్నిటిని శుభ్రం చేయించి, మళ్ళీ పెయింట్ వేయించి, ప్రతి ఆరు నెలలకు ఒకసారి మెయింటెనెన్స్ చూసిన సందర్భాలు ఉన్నాయన్నారు. గ్రామాల్లో ఎక్కడ ఏ చిన్న ఇబ్బంది వచ్చినా ప్రజలు మొట్టమొదట ప్రశ్నించేది అక్కడ పనిచేస్తున్నటువంటి పంచాయతీరాజ్ సిబ్బందిని అని గ్రహించి అందరూ కూడా చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. , అక్కడ టెండర్ కన్సల్టేషన్ జరుగుతా ఉంటది. వాస్తవానికి నేను వేరే పని మీద ఉన్నా ఇవాళ ఈ పంచాయతీరాజ్ దినోత్సవంలో మీతో పాటు నేను కూడా భాగస్వాములు కావాలని చెప్పి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. 2019- 24లో రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి కార్యక్రమం. కొన్ని రకాలుగా నష్టపోయిందన్నారు. . మరి ఉద్యోగ సంఘాలు మీరు కూడా చాలామంది చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. . ఈ ప్రభుత్వం మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కారం చేయడానికి ముందుంటుందన్నారు.

**ఈరోజు మనం కూడా ఆలోచించాలి రాష్ట్ర బడ్జెట్ ఎంత? కేంద్రం నుంచి వచ్చే నిధులు ఎంత?**

వసూలైన నిధులు ఎంత ఉంది అని మీరు కూడా అవగాహన తెచ్చుకోవాలన్నారు..ఇవాళ పన్నుల రూపంలో మనకు వస్తున్నది లక్షా 5000 కోట్లు అయితే దాంట్లో 99 శాతం నిధులు మన విద్యా వ్యవస్థ, జీతం కింద ఖర్చు అవుతుందన్నారు. పేదలకి ఇచ్చినటువంటి హామీలు అమలు పరుచుకోవడానికి సూపర్ సిక్స్ లో పెన్షన్లు గానీ, ఉచిత బస్సు గానీ ఇవన్నీ కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాల్సినటువంటి అవసరం ఉందన్నారు. అందుకనే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్ర ఆదాయాలను ఎలా పెంచాలి?ఉపముఖ్యమంత్రి కూడా సహకారం అందిస్తున్నారన్నారు. అనకాపల్లి జిల్లాలో రామ్ బిల్లులో రెన్యూ ఎనర్జీ అనే ఒక సంస్థ 5400 కోట్లతో నిన్న ప్రారంభించామన్నారుఇప్పుడు భారతదేశంలో వచ్చినటువంటి పెట్టుబడులు అన్నిటికన్నా కూడా 25% పెట్టుబడులు ఒక ఆంధ్ర రాష్ట్రానికి వచ్చాయంటే ఒక విజినరీ ముఖ్యమంత్రి రాష్టానికి ఉంటే ఎలా ఉంటుందనే దానికి ఇదే ఒక నిదర్శనం అన్నారు. ఈ పెట్టుబడులు రావడం వల్ల లాభం యువతకు వారి అవకాశాలు లభిస్తాయన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఈ ఐదు సంవత్సరాలు కల్పించాలనే లక్ష్యంగ పెట్టుకోవడం జరిగిందన్నారు. . తద్వారా జీవన స్థితిగతులు కూడా మారిపోతాయన్నారు.ప్రభుత్వం చూపించినటువంటి పాలసీ వల్ల, ప్రభుత్వాలు తీసుకొచ్చినటువంటి సవరణల వల్ల ఇవాళ మనకి పెట్టుబడులు ఎక్కువగా వస్తున్నాయన్నారు.జల జీవన్ మిషన్ కింద 4000 కోట్ల రూపాయలు మంజూరు అయిందన్నారు. ముఖ్యంగా మనం కృష్ణా జిల్లాలో ఎక్కువ శాతం తీర ప్రాంతంలో ఉన్నందున. గ్రామాల్లో బోర్లేస్తే ఉప్పు నీళ్లు పడతాయనీ, ముఖ్యమంత్రినీ, ఉపముఖ్యమంత్రినీ , కృష్ణా జిల్లాని ప్రత్యేక దృష్టితో చూడాలని కోరామన్నారు. మచిలీపట్నానికి ఈ పరిసర అవనిగడ్డ పెడన నియోజకవర్గాలకు మంచి నీటి కులాయి ద్వారా ఇంటింటికి నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి సహకరించాలని కోరితే తప్పకుండా ఇస్తామని చెప్పారన్నారు. ఆ కార్యక్రమం నెరవేర్చాల్సినటువంటి బాధ్యత వారిపై ఉందన్నారు. మీరు ప్రతి ఇంటిలో ఈరోజు నెల సంవత్సరంలో రోడ్లన్నీ కొంతవరకు చేయగలిగాం. ఈ ప్రభుత్వం పక్షాన అందరూ ప్రజలకి అవకాశం ఉన్నంతవరకు చేయాల్సినటువంటి బాధ్యత వారిపై ఉందన్నారు. అందరికీ పంచాయతీరాజ్ దినోత్సవ శుభాకాంక్షలుత ెలుపుతున్నామన్నారుజిల్లా కలెక్టర్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ కన్న కలలు గ్రామ సీమలే దేశానికి పట్టుకొమ్మలన్నారు.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెండు సంవత్సరాలుగా చేసిన కృషితో జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలు ప్రస్తుతం స్వచ్ఛ పంచాయతీలుగా కనపడుతున్నా యన్నారు మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ఏ రకమైన ధృవీకరణ పత్రం కావాలన్నా గ్రామ పంచాయతీలపైనే ఆధారపడి ఉంటారన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రజల జీవితాల్లో చాలా ముఖ్యమైన కీలక పాత్ర పోషిస్తుందన్నారు.భారత రాజ్యాంగం ఏ స్ఫూర్తితో సవరించారు ఆ స్ఫూర్తి నెరవేరాలని, పూర్తిస్థాయిలో ప్రజలందరికీ అన్ని వసతులు సమకూర్చాలన్నారు. ఉద్యోగులందరూ రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలన్నారు.ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లో కృష్ణాజిల్లాను అగ్రస్థానంలో నిలుపుతున్న ఉద్యోగులందరికీ అభినందనలు తెలుపుతు న్నానన్నారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖలో విశేష ప్రతిభ చూపిన ఉద్యోగులకు మంత్రివర్యులు, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంయుక్తంగా ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఇన్చార్జి డిపిఓ డాక్టర్ జే అరుణ, డిఎల్పిఓలు రజావుల్లా, సంపత్ కుమారి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, పలువురు ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్కరణలతో ఏపీని అభివృద్ధి కేంద్రంగా మారుస్తాం




- **సంప్రదాయ విద్యుత్ స్థానంలో సోలార్ వినియోగం పెరగాలి**
- **కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ విజయవంతం చేద్దాం**
- **గత ఐదేళ్లు రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారు**
- **మచిలీపట్నంలో పీఎం సూర్య ఘర్ పథకం సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం ఏప్రిల్ 24,(మనం న్యూస్)ః రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని మార్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడు దేనని రాష్ట గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం 23వ డివిజన్లో వుల్లంగి పాలెం లోని ఎస్సీ ఎస్టీ కాలనీలలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్, డొమెస్టిక్ యూనిట్ల ప్రారంబోత్సవంలో మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత మంత్రివర్యులు అక్కడి బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొచ్చిన వారిని అభినందించారు. మచిలీపట్నం ఉల్లింగిపాలెం ఎస్సీ ఎస్టీ కాలనీలో 2 కిలోవాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసుకున్న యూనిట్ను పరిశీలించారు

అనంతరం ఏర్పటు చేసిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఇప్పుడు సోలార్ యుగం మొదలైందన్నారు. .దేశంలో సంప్రదాయ విద్యుత్ వినియోగానికి బదులుగా ప్రత్యామ్నాయ విద్యుత్ వ్యవస్థపై ఆధారపడడంతో పాటుగా, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిచ్చామన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం ప్రకటించి. రూ.1.20 లక్షలకే 2 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కల్పించారన్నారు. అందులోనూ బడుగు బలహీన వర్గాలకు మరింతగా తోడ్పాటు అందిస్తున్నారన్నారు. .ఇంటిపై ఏర్పాటు చేసుకున్న ప్యానెల్స్ కు అద్దె కూడా చెల్లిస్తున్నారన్నారు. . 2 కిలోవాట్ల సోలార్ ప్యానెల్ కు సబ్సిడీ అందిస్తున్నారూ. ఎస్సీ ఎస్టీలకు పూర్తి ఉచితం అన్నారు.. గ్రిడ్కు అనుసంధానం చేయడం ద్వారా అదనపు విద్యుత్తుకు ఆదాయం పొందే అవకాశం కలుగుతుంది.2014-19లో రాష్ట్ర విభజన సమయానికి 24 మిలియన్ యూనిట్ల లోటులో ఉంటే 2019 నాటికి ఏపీని మిగులు విద్యుత్ కలిగిన రాష్ట్రంగా మార్చామన్నారూ.. . గత ప్రభుత్వంలో వ్యవస్థ మొత్తాన్ని అస్తవ్యస్థంగా తయారు చేశారన్నారు. . పీపీఏలు రద్దు చేసి, అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేశారన్నారు. చంద్రబాబు నాయుడు పీపీఏల ద్వారా రూ.4కే యూనిట్ కొనుగోలు చేసేలా ఒప్పందం చేసుకుంటే.. గత ప్రభుత్వం వాటిని రద్దు చేసి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపిందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే సోలార్, విండ్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పంప్డ్ పవ్వ కూడా దృష్టి పెట్టామని, రివర్స్ పంపింగ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల కారణంగానే పెట్టుబడులు ఏపీకి క్యూ కడుతున్నాయన్నారు. అనకాపల్లిలో 6 గిగావాట్ల సోలార్ వాట్ల పవర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేశామన్నారు. . దేశంలో ఇప్పటి వరకు 1 గిగవాట్ మాత్రమే ఉంటే.. గూగుల్ మూడు గిగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చిందన్నారు. . మరో మూడు గిగావాట్ల డేటా సెంటర్లు కూడా రాబోతున్నాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని. సంక్షేమ పథకాలకు తోడుగా.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారూ.. . పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ వంటి పథకాలు కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు.. గుంతలు లేని రోడ్లు సాకారం చేసి చూపించామన్నారు.. ప్రతి పేద వాడికి సొంతిళ్లు సాకారం చేసి చూపించామన్నారు. పేదలకు ప్రయోజనం చేకూర్చే సూర్య ఘర్ పథకాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. . ఇప్పటికే మచిలీపట్నంలో 975 ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేశామని. నియోజకవర్గం మొత్తాన్ని సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తామన్నారు.. నియోజకవర్గంలో 10 వేల కనెక్షన్లు లక్ష్యం నిర్దేశించారనీ. దాన్ని సాధించేందుకు అవసరమైన మేరకు తోడ్పాటు అందిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిడిసిఎల్ ఎస్ఈ రవీంద్రబాబు, ఈఈ గోవిందరావు, డి ఈ రామకృష్ణ, ఏ ఈ రమణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.